# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 88 గురువారం, జూలై 17, 2025, పేజీలు - 8 వెల : 3/-







# కేంద్రమంత్రి పాటిల్ సమక్షంలో

## చంద్రబాబు, రేవంత్ భేటి 10 అంశాలపై కొనసాగుతున్న చర్చలు

- జలవివాదాలపై ఇద్దరు సిఎంలతో పాటిల్ చర్చలు
- గోదావరి ,కృష్ణా నీటి కేటాయింపులపై తెలంగాణ పట్టు
- మిగుల జలాల అంశాలపై ఎపి ప్రత్యేక దృష్టి
- ఢిల్లీలో కొనసాగుతున్న చర్చలు



న్యూ ఢిల్లీ : ఎపి, తెలంగాణల మధ్య జ-ల వివాదాల నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కీలక సమావేశం ప్రారంభమైంది. ఇందులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు, ఆయా రాష్ట్రాల నీటి పారుదల మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. ఈ భేటీ ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న పాత వివాదాల పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న తాజా ప్రయత్నంగా పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులపై తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చినట్లు సమాచారం.. విభజన ముందునాటి కేటాయింపులపై అభ్యంతరం చెప్పారు తెలంగాణ అధికారులు. మొత్తం 10 అంశాలనై చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారంరాయలసీమకు జీవనం బనకచర్ల ప్రాజెక్టుఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుతో సముద్రంలో వృథాగా పోతున్న 200 టీఎంసీల గోదావరి వరద నీటిని కర్నూలు జిల్లా బనకచర్ల వరకు తరలించాలన్నది ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టుతో 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ఏపీ వాదిస్తోంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి ఇది వెలుగుల బాటగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. కేంద్ర సహకారం అందితే తాము వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధమని ప్రకటించారు. కాగా, ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేవని, అసలు ఈ విషయంలో చర్చక్కూడా ఒప్పుకోబోమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.. అయినప్పటికే ఎపి ప్రభుత్వం మిగులు జలాల అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చినట్లు సమాచారం.

# జలాల విషయంలో

## స్పష్టంగా ఉన్నాం : మంత్రి శ్రీధర్‌బాబు



పెద్దపల్లి,: గోదావరిజలాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో స్పష్టం చేసినా ఏదోరకంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి లో నిర్వహించిన ఇందిరాశక్తి సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటూ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని ఆలోచన చేసిన కేసీఆర్ తమకేమి తెలియనట్లు వ్యవహ రిసున్నారని విమర్శించారు.నీటి వాటాల విషయంలో రాజీ లేదు గోదావరిలో తెలంగాణ హక్కుగా రావాల్సిన ఒక్క నీటి బొట్టును కూడా వదులుకోబోమని, మన వాటా విషయంలో కేంద్ర ప్రభుత్వంతో అన్ని ప్రయత్నాలు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నీటి వాటాల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితిలో అంగీకరించబోయేది లేదన్నారు. తెలంగాణకు దక్కాల్సిన వాటా దక్కిన తర్వాతే మిగతా ప్రాంతానికి అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం అన్నారు. కాళేశ్వరం సమీపంలోని రైతులకు నీరు ఇవ్వకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని దుయ్యబట్టారు. కూలిపోయిన డ్యామ్ ల గురించి బీఆర్ఎస్ నేతలు ఇవాళ గొప్పగా మాట్లాడుతున్నారని బనకచర్ల విషయంలో ఆనాడు లేని ఆరాటం ఇవాళ వచ్చిందా అని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి ..మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని, విద్యార్థులకు యూనిఫాంలు కుట్టే పనులు మహిళా సంఘాలకే అప్పగించామని మంత్ర శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి మహిళలకే అప్పగించామన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నామని ఇదే గతంలో అయితే కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీలో బస్సులు అద్దెకు తీసుకునేవారని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరు లుగా చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి ఆలోచనలో భాగంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమనే లక్ష్యంతో పని చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

# కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించండి

## మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాశారు. ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా కూడా ఉన్నారు.'రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను మంజూరు చేస్తూ చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని మేము కోరుతున్నాం. లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాం' అని ఆ లేఖలో రాహుల్, ఖర్గే పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా అక్కడి ప్రజలు కోరుతున్నారని ఆ లేఖలో కాంగ్రెస్ అగ్రనేతలు ఇరువురు కోరారు. దీనితో పాటు లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఈ రెండు డిమాండ్లు చట్టబద్ధమైనవని, అవి రాజ్యాంగపరంగా, ప్రజాస్వామ్యపరంగా ప్రజలకున్న హక్కులని సూచించారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర పతిపత్తి కల్పించిన ఉదాహరణలు గతంలో ఉన్నాయని, అయితే జమ్మూకశ్మీర్ విషయంలో ఇందుకు భిన్నంగా జరిగిందని, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతానికి తగ్గించి విభజించడం మొదటిసారిగా జరిగిందని ఆ లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు.'రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యక్తిగతంగా మీరు పలుమార్లు చెప్పారు. 2024 మే 19న భువనేశ్వర్ ఇంటర్వ్యూలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిప త్తిని పునరుద్ధరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కుంటామని మీరు చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని పార్లమెంటులో చెప్పినట్టు కూడా శ్రీనగర్‌లో 2024 సెప్టెంబర్ 19న జరిగిన ర్యాలీలో మీరు పునరుద్ఘాటించారు' అని కాంగ్రెస్ అగ్రనేతలిరువురు ప్రధానికి గుర్తుచేశారు. 370వ అధికరణ సమయంలోనూ సాధ్యమైన ంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశంలో కేంద్రపాలిత జమ్మూకశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించే చట్టాన్ని తీసుకురావాలని ప్రధానికి వారు విజ్ఞప్తి చేశారు.

# పాలిసెట్ సీట్ల

## కేటాయింపు తొలి విడతలో 65.5% సీట్ల భర్తీ

హైదరాబాద్, : టీజీ పాలిసెట్ మొదటి విడత సీట్లను సాంకేతిక విద్యాశాఖ అధికారులు కేటాయించారు. తొలి విడతలో 65.5% సీట్లు భర్తీ అయ్యాయి.ఈ సారి ప్రభుత్వ కాలేజీలకే విద్యార్థులు జైకొట్టారు. మొత్తం సీట్లలో ప్రభుత్వ కాలేజీల్లో 82% సీట్లు నిండగా, ప్రైవేట్ కాలేజీల్లో 50% సీట్లు నిండాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో 10,012 సీట్లు భర్తీకాలేదు. 80,949 మంది క్వాలిఫై కాగా, 20,811 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు.సీట్లేమో 28,996 ఉన్నాయి. మొత్తం సీట్ల కంటే 8వేల మంది తక్కువగా వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నా మరో రెండు వేల మంది సీట్లు దక్కించుకోలేకపోయారు. సీట్లు పొందినవారు 18లోగా ఫీజు చెల్లించి, ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. లేదంటే సీటు కోల్పోయినట్టే. 31 నుంచి పాలిటెక్నిక్ మొదటిసెమిస్టర్ క్లాసులు ప్రారంభమవుతాయి.

# గవర్నర్ ఆమోదిస్తారా

## బీసీ రిజర్వేషన్ల చుట్టూ పొలిటికల్ వార్



హైదరాబాద్, : తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ నిర్ణయం కీలకం కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపితేనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉంటుంది. ఒకవేళ గవర్నర్ తిరస్కరించడమో లేక అభ్యంతరాలు వ్యక్తం చేస్తే రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మరి ఈ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం పెడతారా లేక న్యాయ, రాజ్యాంగ పరిశీలనకు పంపుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ రాజ్యాంగ పరిశీలనకు పంపిస్తే మాత్రం నిర్ణయం తీసుకునేందుకు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గవర్నర్ ఆర్డినెన్స్‌ను తిరస్కరిస్తే పరిస్థితి ఏమిటీ, ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందనే అంశంపై కూడా ఉత్కంఠ నెలకొంది.మరోవైపు బీసీ రిజర్వేషన్ల చుట్టూ తెలంగాణలో పొలిటికల్ వార్ కంటిన్యూ అవుతూనే ఉంది. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని తాము ఒప్పుకోబోమని, ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిస్తే తిరస్కరిస్తామని తెలంగాణ బీజేపీ చెబుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10% రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమని మండిపడుతున్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలంగాణ బీజేపీ నేతలు హెచ్చరిస్తున్నారు.ఇటు ప్రభుత్వం మాత్రం%% స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని సీరియస్‌గా తీసుకొని.. మరింత వేగంగా ముందుకెళ్తోంది. అందులో భాగంగానే ఆర్డినెన్స్ ఫైల్ రాజ్‌భవన్‌కు వెళ్లింది. సంబంధిత మంత్రి, సీఎం సంతకాలు చేసి గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు ఆర్డినెన్స్ ఫైల్‌ను పంపారు. 285(ఎ)సెక్షన్‌లో సవరణ చేస్తూ ఎటువంటి లీగల్ చిక్కులు రాకండా ముసాయిదా డ్రాఫ్ట్‌ను గవర్నర్‌కు పంపారు. గవర్నర్ నుంచి ఆమోదం రాగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది ప్రభుత్వం. అయితే గవర్నర్ ఏ నిర్ణయంతీసుకుంటారన్నదానిపైఉత్కంఠనెలకొంది.

# తెలంగాణలో జిల్లాల

## వారిగా జెడ్పీటిసి, ఎంపీటీసీల స్థానాలు



హైదరాబాద్: - స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపిపి , జడ్పీటిసీ స్థానాలను ప్రకటించింది తెలంగాణ ప్రభు త్వం 31 జిల్లాలలో మొత్తం 566 ఎంపిపిలు, జడ్పీటీసీ లుగా నిర్ధారించింది.. అలాగే మొత్తం 5773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నా యని పేర్కొంది.. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీచేసింది తెలంగాణ ప్రభు త్వం రేవంత్ ప్రభుత్వం.

# కేంద్ర కేబినెట్ భేటీ.

## పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, జులై 16: ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం - 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది.దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. అందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు. పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడంతోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది .అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్లపెట్టుబడికికేంద్రకేబినెట్ఆమోదంతెలిపింది.

# పల్లెల్లో సాగునీళ్లు లేవు

## పట్నంలో తాగునీళ్లు లేవు : కేటీఆర్



హైదరాబాద్ : అటు పల్లెల్లో.. ఇటు పట్నంలో మొదలైన సాగు, తాగునీటి కష్టాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పల్లెల్లో సాగునీళ్లు లేవు.. పట్నంలో తాగునీళ్లు లేవు అని కేటీఆర్ విమర్శించారు. నాడు ఇంటింటికీ నల్లా నీళ్లు నేడు సాగు, తాగునీళ్లు లేక జనం కన్నీళ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కృష్ణా, గోదావరి నదుల నిండా నీళ్లు పారుతున్న, వాటిని ఎత్తిపోయకుండా కాంగ్రెస్ సర్కార్ కక్షగట్టిందని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం గేట్లు తెరిచిపెట్టారు, పాలమూరు రంగారెడ్డి పనులు పడావుపెట్టారు అని ధ్వజమెత్తారు. సర్కారు మోసానికి సాక్ష్యంగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు వెలవెలబోతున్నాయన్నారు. బోర్లు అడుగంటిపోయాయని, పొలాలు పడావున పడ్డాయన్నారు.వ్యవసాయానికే కాదు .. వ్యక్తిగత అవసరాలకు నీళ్లు లేని దుస్థితి ఏర్పడిందన్నారు. సాగునీళ్లను వదిలిపెట్టి తాగునీళ్లకూ ప్రభుత్వం బలిపెడుతుందన్నారు. రెండు రోజులు ఎదురు చూసినా రాని ట్యాంకర్లు. ఎన్ని సార్లు ఫోన్లు చేసినా స్పందించని అధికారులు. సర్కారు నిర్వహణ లోపంతో రోజుకు ఏకంగా ఎనిమిది వేల ట్యాంకర్ల డిమాండ్. పాలన చేతగాక వ్యవస్థలు పతనమవుతున్నాయి. నీళ్లు కొనలేక, పాట్లు పడలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ పాపం ప్రజలకు శాపంగా మారిందన్నారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# కోటి మంది మహిళలను


## కోటీశ్వరులను చేయడమే లక్ష్యం : మంత్రి సీతక్క



పెద్దపల్లి రూరల్, జులై 16: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. పెద్దపల్లి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో బుధవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే 60లక్షల యూనిఫారాలు మహిళా సంఘాలకు కుట్టేందుకు ఇచ్చి రూ.30 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. . అనంతరం జిల్లాలోని మహిళా సంఘాలకు కేటాయించిన 9 బస్సులను ప్రారంభించారు. జిల్లాలోని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ బకాయిలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల రైతులకు

## అండగా ఉంటాం : మాజీ మంత్రి హరీష్‌రావు



గుమ్మడిదల, జూలై 16 : మండల కేంద్రంలోని 109 సర్వే నంబర్ అసైన్డ్ భూములను కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు భూబాధితులకు హామీ ఇచ్చారు. గుమ్మడిదలలోని 157 ఎకరాల అసైన్డ్ భూమిని ఇండస్ట్రీయల్ పార్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీనికోసం జిల్లా, మండల రెవెన్యూ అధికారులు రైతుల జాబితాను సిద్ధం చేశారు. గతంలో ఆర్‌డీవో, తహసిల్దార్ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. రైతులకు న్యాయపరంగా రావలిసిన పరిహారాన్ని ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇటీవల భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ. 15 లక్షలు ఇస్తామని అధికారుల నుంచి సమాచారం రావడంతో రైతులు మండిపడుతున్నారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న గుమ్మడిదల మండలంలో భూములకు మంచి ఖరీదు ఉందని ఎకరానికి సుమారుగా రూ.4 నుంచి 5 కోట్ల రూపాయాలు పలుకుతున్న భూములకు రూ.15 లక్షలు, ఇండ్ల స్థలానికి మూడు వందల గజాల భూమిని ఇస్తామని అధికారులు అంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధనరెడ్డి గుమ్మడిదల రైతులతో బుధవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి వివరించారు. అంతే కాకుండా ఈ భూముల్లో గత కొన్ని దశాబ్దాలుగా రైతుల వినియోగంలో ఉన్నప్పటికి, రెవెన్యూ రికార్డులో నమోదు కాలేదని, ప్రభుత్వం సేపట్టిన భూసేకరణలో వారికి అన్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ అంశంపై స్పందించిన మాజీ మంత్రి హరీష్‌రావు సంబంధిత అధికారులతో పూర్తి స్థాయిలో చర్చించి సమస్యకు తగిన పరిష్కారం తీసుకరావడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరితో పాటు జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్, నాకులు చంద్రారెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# బొల్లారంలో క్రీడా స్థలప్రాంగణం

## స్వాధీనం చేసుకున్న జిల్లా క్రీడాశాఖ




**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్** గత కొన్ని కబ్జాకు గురైన క్రీడా స్థల ప్రాంగణాన్ని కోర్టు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డి జిల్లా క్రీడా శాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారుల సంయుక్త సహకారంతో బుధవారం స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 254లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం3వ తేదీ జూలై 2015 లో 4.24 గుంటల స్థలాన్ని కేటాయించి,9 జూన్ 2017లో క్రీడాశాఖ అధికారులు పంచనామా చేసి ఆ స్థలాన్ని క్రీడా ప్రాంగణం కోసం ఏర్పాటు చేశారు.అయితే ఇట్టి స్థలం తమదే అంటూ కొందరు వ్యక్తులు కోర్టుని ఆశ్రయించడంతో, కోర్టు అట్టి స్థలంపై పూర్తి హక్కులు క్రీడాశాఖ కే చెందుతుందని తీర్పు ఇవ్వడంతో బుధవారం ఉదయం క్రీడాశాఖ అధికారులు క్రీడాస్థల ప్రాంగణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం 2 కోట్ల 65 లక్షల రూపాయలను కేటాయించినట్టు అధికారులు తెలిపారు. ఈ క్రీడా ప్రాంగణానికి మహాత్మా గాంధి క్రీడా ప్రాంగణం అని నామకరణం చేసినట్లు, అలాగే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలో మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన పనులు ప్రారంభించనునట్లు క్రీడాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడా అధికారి కాశిం బేగ్, సీనియర్ అసిస్టెంట్ అభినవ్ కుమార్, బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, జిన్నారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ, మున్సిపల్ ఆర్ఓ నరసింహులు, ఎస్ఐ లు దశరథ, కిష్టా రెడ్డి,వార్డుఆఫీసర్స్,శానిటేషన్ఇన్స్పెక్టర్వినోద్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- సిద్దిపేట శాసనసభ్యుడు, మాజీ మంత్రి హరీష్ రావు
- రైతుల సమస్యలను వివరించిన రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్** రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు హరీష్ రావు అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 109 భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బుధవారం మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావుని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వివరించారు. ఈ భూములు గత కొన్ని దశాబ్దాలుగా రైతుల వినియోగంలో ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో సరైన నమోదు లేకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో వారు అన్యాయానికి గురవుతున్నారని గోవర్ధన్ రెడ్డి హరీష్ రావుకు వివరించారు. ఫలితంగా నష్టపరిహారం అందక, రైతులు తమ జీవనాధారాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్పందించిన హరీష్ రావు, సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యకు తగిన పరిష్కారం తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, నాయకులు చంద్రారెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

# అధునాతన క్యాన్సర్ పరిశోధనలో వి.జగన్మోహన్ రెడ్డికి పీహెచ్డీ



**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్** :క్యాన్సర్ నిరోధక ఔషధ అభివృద్ధి రంగానికి గణనీయమైన సహకారాన్ని అందించిన, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వి. జగన్మోహన్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ట్రయాజోల్ హైబ్రిడ్ నైట్రోజన్ హెటెరోసైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ, జీవ మూల్యాంకనంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. క్లిక్ కెమిస్ట్రీ, రామాచారి %ాతీస్త్రూాఖజ% పద్ధతులను ఉపయోగించి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి నూతన సల్ఫోనిల్-1,2,3- ట్రయాజోల్-పిరిమిడిన్ హైబ్రిడ్ లను సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. ఈ సమ్మేళనాలు వివిధ మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా శక్తివంతమైన ఇన్ విట్రో సైటోటాక్సిసిటీని ప్రదర్శించాయన్నారు. %ఎమాఖ, వీజఖీ-7, నిరోధక పరీక్షలలో ప్రామాణిక ఔషధ ఎర్లోటినిబ్ ను అధిగమించినట్టు తెలియజేశారు. డాక్టర్ రెడ్డి అభివృద్ధి చేసిన ఉత్పన్నాలు రొమ్ము క్యాన్సర్ కణ తంతువులు-231 లకు వ్యతిరేకంగా ఆశాజనకమైన కార్యాచరణను చూపాయన్నారు. %జు+ఖీ=%, ట్యూబులిన్ పాలిమరైజేషన్ వంటి కీలకమైన క్యాన్సర్ సంబంధిత మార్గాలను లక్ష్యంగా చేసుకోవడంలో ట్రయాజోల్-ఆధారిత స్కాఫోల్డ్ ల చికిత్సా సామర్థ్యాన్ని ఆయన పరిశోధన విశ్లేషించినట్టు తెలిపారు. డాక్టర్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాతకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

## ఎల్లమ్మ బోనాల ఘనంగా వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణం, పాతకేరిలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం నుండి శ్రీ దుర్గాభవాని మాత మందిరం వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను పద్మశాలి కుల బంధువులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి నియోజకవర్గం ఎం ఎల్. ఎ సతీమణి చింతా అరుణ, కుమారుడు చింతా సాయినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించి బోనాలను ప్రారంభించారు. పట్టణ పద్మశాలి సేవాసంఘం నాయకులు చింతా ఆనంద్, మధునాల నర్సింలు, చింతా శేఖర్, పట్టణ అధ్యక్షులు మేకల జనార్ధన్ పాల్గొన్నారు. ఆశాడ మాస సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలను దుర్గాభవాని మాతకు మరియు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు చిల్వేరి రవి, కార్యదర్శి కొంగరి ప్రభు, గాజుల కృష్ణ, మాణిక్యం, పరామదాసు, న్యాలం ఫణి కృష్ణ, రుమాండ్ల రాజు, నెల్లి కృష్ణ, ఆర్. ప్రకాష్, జగదీశ్వర్, అమృతం స్వామి, చిల్వేరి వెంకటేశం, బిజ్జరాజు, రామ కృష్ణ, బాబు, కొంగరి నర్సింలు, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట



**సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర**
**గ్రామీణ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర అభినందనీయం**
**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం**
**సిగాచి పరిశ్రమ ఘటనలో కలెక్టర్ ప్రావిణ్య శ్రమ ప్రశంసనీయం**
**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు**
**మహిళా సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ**
**11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**
**ప్రమాదాల్లో మృతి చెందిన మహిళా సమైక్య సభ్యుల కుటుంబాలకు 12 లక్షల రూపాయల భీమా పత్రాల అందజేత**
**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**
**భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా సమైక్య సభ్యులు**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11 పోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపా యల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని.. ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి తార్కానమని అన్నారు. ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉందని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం. .ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు



# మేడ్చల్ 23వ వార్డులో

## పర్యటించిన మున్సిపల్ కమిషనర్

- మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఈ రోజు బుధవారం పలు గల్లీలు,బస్తీలు పర్యటిస్తూ రోడ్లపై చెత్త వేయకూడదని హెచ్చరిస్తూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవంటూ,ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరికీ వస్తాయని రాని వారికి రెండో విడతలో వస్తాయని ఇళ్ళు లేని వారు ఒకే దగ్గర 5గురు లేదా 6 గురు ఒకే దగ్గర కట్టుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని 40 గజాల లోపు ఉన్న వారికి ఒకే దగ్గర మోడల్ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవచ్చని కమీషనర్ చంధ్ర ప్రకాష్ రెడ్డి గారు తెలియజేస్తూ తదనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని దూధిఖాన (వ్యాక్సినేషన్) సెంటర్ ను సందర్శించి కావలసిన మౌళిక సదుపాయాలు అందజేస్తామని మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ చంధ్ర ప్రకాష్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేసారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది రాంచందర్,వికాస్,శ్రీనివాస్,లెన్నిశ ప్రేసిల్ల 23వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కొడే నాగేందర్ కురుమ,మహమ్మద్ సాబేర్,శివ,వెంకటేష్,మనోజ్,పవన్ కుమార్,మహమ్మద్ అక్రం,సయ్యద్ అఖిల్,మహమ్మద్ రంజు,సోహెల్,దీప్ దాస్ 23వ వార్డు సభ్యులు,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించిన

# హైదరాబాద్ ఐబీఎస్ యూనివర్సిటీ



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** ఆరోగ్య అవగాహన కార్యక్రమం మహిళల అభివృద్ధి కేంద్రం మరియు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఐసిఎఫ్ఎఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఐబీఎస్) డీమ్డ్-టు-బి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన అత్యుత్తమ కేంద్రాలలో ఒకటైన మహిళల అభివృద్ధి కేంద్రం ( సి డబ్ల్యూ డి) డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్ తో కలిసి, 16 జూలై 2025న ఐ బి ఎస్ క్యాంపస్‌లో ఒక ప్రభావవంతమైన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం విద్యార్థులు, అధ్యాపకులు, మరియు సిబ్బందిలో శారీరక ఆరోగ్యం మరియు జీవనశైలిపై అవగాహన పెంపొందించి, సమగ్ర ఆరోగ్యాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యాచరణకు ప్రఖ్యాత వైద్యనిపుణురాలు డాక్టర్ దివ్య బంస్వాడా మార్గదర్శకత్వం వహించారు. ఆమె నిర్వహించిన ఫిజికల్ వెల్నెస్ సెషన్ లో శారీరక ఆరోగ్య నిర్వహణ, సమతుల ఆహారం, ధ్యాన పద్ధతులు, మరియు క్రమబద్ధమైన జీవనశైలిపై ఆమె వివరణాత్మకంగా చర్చించారు. ఆమె ఉపన్యాసం ఆలోచనలకు తావిచ్చే విధంగా, నిజ జీవితానికి అన్వయించేలా, సున్నితంగా మరియు స్పష్టంగా సాగింది. “క్రమశీల జీవనశైలే సుఖదాయకమైన జీవితం యొక్క మూలాధారం” అన్న సందేశాన్ని ఆమె వినూత్నంగా అందించారు. అర్బన్ ప్రాంతాల్లో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై కూడా ఆమె దృష్టి సారించారు. జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణకు అనుసరించదగిన చర్యలను సూచించారు. వ్యక్తుల రోజువారీ అలవాట్లు, పర్యావరణం మరియు మనస్తత్వం పట్ల అవగాహన కలిగిన నిర్ణయాలు తీసుకోవడమే ఆరోగ్యంగా ఉండటానికి మార్గమని ఆమె వివరించారు. సాంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలను సరళంగా వివరించి, వాస్తవిక పరిష్కారాలను సూచించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఐసిఎఫ్ఎఐ సొసైటీ చైర్‌పర్సన్ ఎన్. శోభారాణి యసస్వి , సౌజన్య హాజరు విశేషంగా ఆకట్టుకుంది. ఆమె ఆరోగ్య మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల చూపుతున్న మద్దతు అందరికీ ఆదర్శప్రాయంగా ఉంది. ఐబీఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి కూడా ఈ సమావేశంలో పాల్గొని విద్యా సంస్థలలో ఇలాంటి ఆరోగ్య కేంద్రిత కార్యక్రమాల అవసరాన్ని హైలైట్ చేశారు. డా. పద్మావతి, డా. కలచెంజి, ప్రొఫెసర్ జయంతిరెడ్డి, ప్రొఫెసర్ వీణ, డా. అనిత ఆచార్య మరియు పలు విభాగాల ప్రొఫెసర్లు, పిహెచ్.డి స్కాలర్లు - శ్రీమతి స్వాతి సి, శ్రీమతి అరుణ రాజు చురుకుగా పాల్గొన్నారు మరియు చర్చల్లో తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సి డబ్ల్యూ డి సభ్యులు - మిస్టర్ మురళీధరన్ పి, మిస్టర్ హర్షిత్ గబ, మిస్స్ శ్రేయా గుప్తా గారు, నజరియా నుండి మిస్టర్ సౌరవ్, ఔరోబింద్, రాజ్, మిస్టర్ సహిల్, మిస్స్ ఆశ్లేషా, మరియు క్లబ్ న్యూస్‌వైర్ నుండి మిస్టర్ అర్నబ్ ముఖ్యపాత్ర పోషించారు. వారి నిర్వాహణా నైపుణ్యం మరియు సమన్వయంతో ఈ కార్యక్రమం గొప్ప విజయం సాధించగలిగి ఈ ఆరోగ్య అవగాహన కార్యక్రమం ప్రజల్లో తక్షణ అవసరంగా ఉన్న ఆరోగ్య విషయాలను వెలుగులోకి తీసుకువచ్చి, ఆరోగ్యంపై పెట్టే పెట్టుబడి ఇప్పుడు ఎంపిక కాదని, అది అవసరమని గుర్తు చేసింది. మహిళల అభివృద్ధి కేంద్రం సి డబ్ల్యూ డి ఐబీఎస్ తరపున డాక్టర్ దివ్య బంస్వాడా మరియు ఆమె బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. వారి సమయం, సహనం, మరియు సమాజ ఆరోగ్య పట్ల చూపిన అంకితభావం ఈ కార్యక్రమాన్ని స్మరణీయంగా మరియు మార్చివేయగల అనుభూతిగా మార్చింది.

# శ్రీరంగం నుండి తిరుమల

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ



**తిరుమల,16జూలై(వాస్తవ ఆంధ్ర)** ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బుధవారం ఉదయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ బిఆర్ నాయుడు, ఈవో శ్రీ జె.శ్యామలరావు, తమిళనాడు దేవాదాయ శాఖ కార్యదర్శి శ్రీ శ్రీధరన్ కలిసి పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయ శాఖ అదనపు కార్యదర్శి మణివాసగం, శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శ్రీ శివరామ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుందర బట్టర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి టికెట్ల జారీ నూతన కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచండి

**- టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు**

**తిరుమల,16జూలై(వాస్తవ ఆంధ్ర)** తిరుమలలోని అన్నమయ్య భవన్ కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో జూలై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. శ్రీవాణి టికెట్ల సమాచారాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఏఎన్సీ,



హెచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమలలోని ఫుడ్%ద%వాటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి అక్కడ చేపడుతున్న పరీక్షల గురించి సిబ్బందితో ఆరా తీశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా



ఆహార, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీ సుబ్రమణ్యం, డిప్యూటీ ఈవో లు శ్రీ వెంకటయ్య , శ్రీ భాస్కర్ ,శ్రీ సోమన్నారాయణ, డీఈ శ్రీ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ శ్రీ మధుసూదన్, ఇతర పాల్గొన్నారు

# ప్రత్యేక పూజలో పాల్గొన్న నాయకులు

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు జీహెచ్ఎంసీ డివిజన్లోని బండ్లగూడలోని నేతాజీ నగర్ శివాలయంలో రాష్ట్రానికి చెందిన సంగం సభ్యులు ప్రతీ ఏడాది శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అన్నదానాన్ని ఏర్పాటు చేస్తుంటారు, మంగళవారం ఆషాఢమాసం ముగిసే వేళ, శ్రావణమాసం ప్రారంభానికి 15 రోజులు ముందే ఈ పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం సాంప్రదాయంగా కొనసాగుతుంది.



# బొల్లారం: బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి

**బొల్లారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్ లో బుధవారం బోనాల ఉత్సవాలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. నీలామణి దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో ప్రకృతి మాతను పూజిస్తూ బోనాల ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృప కటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా కోరుకున్నట్లు తెలిపారు.



# గుంతలను పూడ్చి ట్రాంపిక్ సమస్యను పరిష్కరించిన జీడిమెట్ల సీఐ మల్లేష్

**కుత్బుల్లాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
శాంతి భద్రతలను అరికట్టడంతో పాటు నిత్యం ప్రజలకు ఏదో ఒక విధంగా సేవ చేస్తూ ప్రజలతో మమేకమైన జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ బుధవారం ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆయన రోడ్డుపై ఉన్న గుంతలను తమ సిబ్బందితో కలిసి మొరం పోసి చదును చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు సిద్ధమయ్యారు. ఇది గమనించిన వాహనదారులు, పాదాచార్యులు శభాష్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పక్కనే ఒక బస్సు షెల్టర్ ఉంది. బస్సు షెల్టర్ ముందు గుంతలు ఉండడంతో ఆర్టీసీ బస్సులు రోడ్డు మధ్యలో నిలిపివేస్తున్నారు. దీంతో వెనక నుండి వచ్చే వాహనదారులు



ఇబ్బంది పడడమే కాకుండా ఇక్కడ టాపిక్ సమస్య తీవ్రమైంది. దీనిని గమనించిన జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ఆర్టీసీ అధికారులను పిలిపించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బస్ షెల్టర్ ముందు గొంతులు ఉండడంతో బస్సును రోడ్డు మధ్యలో ఆపవలసి వస్తుందని ఆర్టీసీ అధికారులు సీఐ కి వివరించారు. దీంతో వెంటనే స్పందించిన సీఐ గడ్డం మల్లేష్ జీడిమెట్ల పోలీసులతో కలిసి ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న గుంతలను జెసిబి సహాయంతో మొరం పోసి పూడ్చారు. అనంతరం రోడ్డు చదును చేశారు. దీంతో ఆర్టీసీ బస్సులు రోడ్డుపై ఆపకుండా బస్ షెల్టర్ ముందే ఆపేందుకు అనుకూలంగా ఏర్పడింది. దీంతో నిత్యం అక్కడ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు జీడిమెట్ల పోలీసులు చెక్ పెట్టారు. ఈ సందర్భంగా సీఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ సమస్యను గుర్తించడమే కాకుండా చేయగలిగే స్థాయిలో ఉన్న అంశాలలో కార్యచరణ పెట్టడంలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు.

# మద్యం మత్తులో చెరువులో పడి వ్యక్తి మృతి

**పేట్ బషీరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు,** మద్యం మత్తులో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గుండ్ల పోచంపల్లి ప్రాంతానికి చెందిన దొడ్ల మల్లేష్ వయస్సు (54) అతనికి ఇద్దరు భార్యలు. ఇద్దరు భార్యలు అతనికి దూరంగా ఉంటున్నారు. దీంతో దొడ్ల మల్లేష్ మద్యనికి పానిపోయాడు. బుధవారం మద్యం మత్తులో గుండ్ల పోచంపల్లి లోని నారాయణ చెరువులో కాలుజారి పడి దొడ్ల మల్లేష్ మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి అక్క కరకపట్ల లక్ష్మీబాయి పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# నల్గొండ జిల్లాలోని గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**- నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పలు అంశాలను పరిలిచి తగిన ఆదేశాలు జారీ.**

**గుర్రంపోడు 16 జూలై** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,వసతి గృహాల పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని దానితోపాటుగా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని,డైనింగ్, పాఠశాల ఆవరణ ప్రాంతంలో పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన



ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని




సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు

# డంపింగ్ యార్డ్ రద్దు చేయండి

**- డంపింగ్ యార్డ్ హటావో గ్రామాన్ని బచావో**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామంలో ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా బుధవారం నిరసనలు 168వ రోజుకు చేరాయి. డంపింగ్ యార్డ్ హటావో గ్రామాన్ని బచావో అంటూ నినాదాలు చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు చేసేంతవరకు పోరాటం ఉదృతం చేస్తామని ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డ్ పనులు ఆపాలని జేఏసీ నాయకులు, గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగం షెడ్యూల్ 9 లో చేర్చాలి

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.**

**మిర్యాలగూడ 16 జూలై** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల బిల్లును అమోధించిన అనంతరం ఆ బిల్లను చట్ట ఆమోదం కోరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు పంపగా దానిని పార్లమెంట్ లోని ఉభయ సభల ఆమోదం కొరకు పంపబడిందని పెండింగ్ లో ఉన్న ఆ బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోద చట్టం చేసి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టం అమలయ్యే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో గల సబ్ - కలెక్టర్ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరంలో అగ్రవర్ణాల పేదల కోసం అంటూ 103వ,రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంట్లో బిల్లు తెచ్చి రిజర్వేషన్ అమలు చేస్తున్న



విధంగానే 2025లో దేశవ్యాప్తంగా కుల గణన చేసి ఆయా జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం విద్యా,ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలని,అలాగే బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించాలని తెలియజేస్తూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా బీసీలకు, దళితులకు పక్కా ఇళ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయ లను కేటాయించాలని అలాగే ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటీ వర్గాల పేద పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందుబాటులోకి తేవాలని అలాగే కార్పొరేట్ పాఠశాల మరియు కళాశాల యూనివర్సిటీలలో వీరందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫీజులు చెల్లించే విధంగా ఈ పార్లమెంటు సమావేశాల్లో చట్ట సవరణ చేయాలని,బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతి వృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమ నెలకొల్పడానికి చిరు మధ్య తరహా వ్యాపారులకు వెంటనే ఐదు లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు 50 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని ఇందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వమే గ్యారెంటీగా ఉండాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ ధర్నాకు సంబంధించిన అంశాలతో కూడిన పత్రాన్ని సంబంధిత కార్యాలయ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్%ఎ% బంటు వెంకటేశ్వర్లు,బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చేగొండి మురళి యాదవ్,జిల్లా అధ్యక్షుడు చిలక రాజు,శ్రీను,అమరారపు పున్నయ్య,తాళ్ల వెంకన్న,పరికె భరత్,శీను,సత్యం, సూరయ్య నాగేశ్వరరావు,సాంబశివరావు,కృష్ణమూర్తి,జయప్రతాప్ తోపాటుగా తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ,ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం తరహా ఓబిసి లకు కేంద్రం చట్టం తీసుకురావాలి.బహుజన్ ముక్తి పార్టీ (బి.యం.పి) నల్గొండ జిల్లా శాఖ చర్చ సమావేశంలో నిర్ణయం.

**- తీన్మార్ మల్లన్న పై దాడిని బడుగు బలహీన వర్గాలపై దాడిగానే భావిస్తున్నాం,తను బీసీ,తన భార్య ఎస్సీ.**
**- తను చేసిన వ్యాఖ్యలపై మంచో-చెడో తేల్చటానికి అనేక న్యాయ మార్గాలున్నాయి, శాంతియుతంగా నిరసనలు తెలుపటానికి అనేక వేదికలు ఉన్నాయి.**
**- బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిలో ఎమ్మెల్సీ గాఉండి, చట్టాలను రూపొందించే వారే ఇలా చట్టాలను ప్రజాస్వామ్యంలో ఉల్లంఘించి భౌతిక దాడులకు, హత్యాయత్నాలకు పాల్పడుతున్న చర్యలను ఖండిస్తున్నాం.**
**- ఈ దాడిని,కేవలం ఒక వ్యక్తి పై దాడిగా చూడడం లేదు,బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం,ఈ దాడిని దృష్టిలో పెట్టుకొని ఈ అగ్రవర్ణ కులాల ఆధిపత్యం పోరు దాడుల నుండి బిసి సామాజిక వర్గాల ప్రజలను రక్షించడానికి ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 మాదిరిగా వెంటనే అమలులోకి తీసుకురావాలని తీర్మానించడం జరిగింది.**
**- చర్చించిన అంశాలపై బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో చర్చించి కార్యాచరణకు తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.**

**నల్గొండ 16 జూలై** బహుజన్ ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా శాఖ ఇటీవల కాలంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీల పట్ల అగ్రవర్ణ కుల రాజకీయాల ఆధిపత్య పోరుతో అనేక దాడులు పెరిగిపోయాయని దానిలో భాగంగా తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి రాజ్యాంగపరమైన పదవులలో ఉండి భౌతిక దాడులకు దిగుతూ హత్యాయత్నాలకి పాల్పడడం ప్రజాస్వామ్యంలో అత్యంత హేయమైన చర్యలుగా ఉన్నాయని ఇలాంటి చర్యలకు ప్రజాస్వామ్యంలో తావు లేవని ఇట్టి చర్యలను బహుజన్ ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని ఈ కార్యక్రమంలో చర్చించిన ఈ అంశాలపై తెలంగాణ రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో సుదీర్ఘమైన చర్చల అనంతరం బడుగు బలహీన వర్గాలకు చెందిన బిసిల పట్ల ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం పార్లమెంటు చట్టసభల్లో బీసీల అకృత్యాల నిరోధక చట్టాన్ని తీసుకురావడానికి గల అంశాలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలను చేయటానికి గల అంశాలపై దృష్టి సారించాల్సి ఉందని తెలియజేయడం జరిగింది.

# ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఎస్టీయూ కృషి

**తాండూర్ :** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకు రాష్ట్రోపాధ్యాయ సంఘం %75 సంవత్సరాలుగా అలుపెరగని కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భట్టారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ పారదర్శకంగా చేయాలని, పాఠశాల స్థాయిలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుల యొక్క వృత్తిపరమైన పనులను వెంటనే పూర్తిచేయాలని కోరారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన




డీఏ, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దసరా నాటికి ఉప్పల్-నారపల్లి కారిడార్ పనులు పూర్తి : మంత్రి కోమటిరెడ్డి

**పీర్జాదిగూడ, జూలై 16 :** వరంగల్ జాతీయ రహదారిలోని చౌరస్తా నుంచి నారపల్లి వరకు జరుగుతున్న ఆరు లైన్ల కారిడార్ రోడ్డు పనులను పూర్తిచేసి ప్రజలకు దసరా నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పీర్జాదిగూడలో జరుగుతున్న కారిడార్ రోడ్డు పనులను మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారిడార్ పనులు ప్రారంభించి 8 సంవత్సరాలు గడుస్తుందని, ఫ్లైఓవర్ పనుల్లో ఆర్థిక ఇతర కారణాలతో జాప్యం జరిగిందన్నారు. ఏదేమైనా మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు. వచ్చే



దసరా నాటికి ఫ్లైఓవర్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి కారిడార్ పనుల జాప్యంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నగరంలోని పీవీ ఎక్స్ ప్రెస్ హైవే తర్వాత 8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఆరులైన్ల ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, బీర్ల ఐలయ్య, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు బట్టి తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు



**మంచిర్యాల అర్బన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో నిర్వహిస్తున్న కల్లు బట్టి తయారీ కేంద్రం పై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడులు చేశారు. తయారీ కేంద్రంలో లభించిన తెల్లకల్లు శాంపిల్లను సేకరించారు. బాటిళ్లకు నిబంధనల ప్రకారం సీల్ వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్సు సీఐ సమ్మయ్య మాట్లాడుతూ కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో జరిగిన కల్తీ కల్లు ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సేకరించిన తెల్ల కల్లు బాటిళ్లను సీజ్ చేసి నిజామాబాద్‌లోని కెమికల్ ల్యాబ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి వచ్చే రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎక్సైజ్ సిబ్బంది సాగర్, రమేశ్, కవిత పాల్గొన్నారు

# జాగ్రత్త పడండి.. రేవంత్ సర్కార్‌కు కవిత సూచన



**హైదరాబాద్, జులై 16:** తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారురాజ్యాంగ సవరణ చేయాలి..!సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని వ్యాఖ్యానించారుజాగ్రత్త పడాలి..!గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ గారు ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌కావాలంటేసబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యేతోనే మక్తల్ నియోకవర్గం అభివృద్ధి : బీఆర్ఎస్ నాయకులు



**మక్తల్ :** మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ నాయకులుఅన్నారు. బుధవారం బీఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు, నాయకులు గాల్ రెడ్డి, ఉజ్జల్లి రవికుమార్, మామిళ్ళ అమ్రేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కొందరు మాజీ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రిజర్వాయర్ , నీళ్లపై, చెరువులపై అవగాహన లేని నాయకులు చిట్టంను విమర్శించడం శోచనీయమని అన్నారు. గడిచిన 18 సంవత్సరాలలో చిట్టెం రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గడపను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మంత్రి శ్రీహరి మెప్పు పొందేందుకు మాజీ ఎమ్మెల్యేను విమర్శిస్తే నియోజకవర్గంలో హైప్ పెరుగుతుందనే ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని విమర్శించారు.గతంలో చిట్టెం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి 150 పడకల ఆసుపత్రి, కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్లను తీసుకువచ్చారని వివరించారు. చెరువులు నింపామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు తమతో కలిసి ప్రాజెక్టుల పరిధిలోని చెరువుల వద్దకు వస్తే వాస్తావాలు తెలుస్తాయని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్, నాయకులు అన్వర్ హుస్సేన్,జుట్ల శంకర్, కురవ వినోద్, మన్నన్,సురేష్ ,హనుమంతు,తిమ్మప్ప, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పాలనను గాలికొదిలి విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్న రేవంత్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**నల్లగొండ, జూలై 16 :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలి, విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్నడని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టి 19 నెలలైనా చేసింది శూన్యం అన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్, ఆయన కుటుంబంపై విమర్శలతోనే కాలం వెళ్లదీస్తున్నట్లు తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం నల్లగొండకు వస్తే ఏం ఇచ్చి పోతాడో, ఎంత అభివృద్ధి చేస్తాడో అని ప్రజలు ఎదురుచూస్తే, పనికిమాలిన మాటలతో సీఎం స్థానాన్ని దిగజార్చుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై సభలో తిట్ల పురాణం ఎత్తుకున్నట్లు తెలిపారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6.47 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, మీరు ఐదు లక్షలకే ఇంత గొప్పలు చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇక బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ పేరుతో రేవంత్‌రెడ్డి కొత్త నాటకానికి తెరలేపాడని ఆయన విమర్శించారు.ధాన్యం దిగుబడి పెరిగింది నిజం కాదా? అది చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా?నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం తుంగతుర్తిలో రేషన్ కార ్డులు ఇవ్వడానికి సభ పెట్టాడా ? లేదంటే జగదీశ్ రెడ్డిని, బీఆ రఎస్ పార్టీని తిట్టడానికి సభ పెట్టాడా అనే విషయాన్ని తెలపా లన్నారు. జగదీశ్ రెడ్డిని మూడు నాలుగు ఫీట్లు అనడం కాదు ఆయన



చేసిన అభివృద్ధి ఎంతో, మీ నాయకులు ఆరు ఫీట్లు ఉండి చేసిన అభివృద్ధి ఎంతో ఇక్కడి ప్రజలకు తెలుసన్నారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు ఇవ్వకుండా రైతుల కడుపులు మాడ్చి గోదావరి నీళు మొత్తం సముద్రంలోకి వదులుతున్నరని దుయ్యబట్టారు. 2014 ముందు రాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తే, 2014 తర్వాత 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగింది నిజం కాదా? అది చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని ఆయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రాకు నీళ్లు తీసుకెళ్తుంటే, ఇంకా ఎడమ కాల్వకు, ఏఎంఆర్‌పీకి నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి జవాబు చెప్పాలన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.సాగర్ ఎడమ కాల్వకు వెంటనే నీళ్లు విడుదల చేయాలిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు పద్ధతిగా మాట్లాడాలే తప్పా పద్ధతి తప్పి మాట్లాడి ప్రజల ముందు పరువు తీసుకోవద్దని హితవు పలికారు. కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపించి సీతారామ ప్రాజెక్ట్‌కు నీళ్లు ఇస్తే వాటిని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సద్వినియోగం చేసుకుంటు న్నారన్నారు. కానీ నల్లగొండలో మాత్రం ఎడమ కాల్వకు నీళ్లు ఇవ్వాలనే సోయి ఇక్కడి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎందుకు లేదని ప్రశ్నించారు. జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అబద్దాలు పదేపదే చెప్పి వాటిని నిజాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు చూస్తే మాత్రం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ 19 నెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. వెంటనే గ్రామాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు, శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, రావుల శ్రీనివాసరెడ్డి, ఐతగోని యాదయ్య,లబొమ్మరబోయిననాగార్జున,నారబోయినభిక్షం పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలి : బీఆర్ఎస్ నేత తోట కమలాకర్ రెడ్డి



**మిరుదొడ్డి, జూలై 16 :** విద్యార్థులు విద్యను కష్టమనకుండా ఇష్టంతో అభ్యసించి భవిష్య త్తును బంగారుమయం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. 2024-2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన శృతికి రూ.10వేలు, శ్రీ నిత్యకు రూ.7500, మనీషాకు రూ.7500, స్వాతికి రూ.5 వేలు చొప్పున బుధవారం మిరుదొడ్డి జడ్పీ పాఠశాలలో ప్రోత్సాహక నగదు బహుతులు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నైపుణ్య ఆర్గనైజేషన్ సంస్థ జిల్లా అధ్యక్షుడు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోనులు, టీవీలు పక్కన పెట్టి భవిష్యత్తుకు ఒక్క లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి ఐలయ్య, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం, కిష్టయ్య, రమేశ్, కుమార్, రాజు ఎల్లం ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్

**హైదరాబాద్, జులై 16:** భూ వివాదం నేపథ్యంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీసీఎస్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. ఖాజాగుడాలోని సర్వే నెంబర్ 19 లోని 10. 32 గుంటల భూమికి తాము యజమానులమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సింగ్, ఆయన భార్య హర్వీందర్ సింగ్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో సదరు స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఐ టవర్ నిర్మాణ సంస్థతో ఆర్పీ సింగ్ ఒప్పందం చేసుకున్నారు.అందులో 3 ఎకరాల 24 గంటల భూమి గిఫ్ట్ డీడ్‌గా ఉన్నట్లు ఐ టవర్ నిర్మాణ సంస్థ గుర్తించింది. ఇదే విషయాన్ని ఆర్పీ సింగ్ దంపతుల దృష్టికి ఐ టవర్ నిర్మాణ సంస్థ తీసుకు వెళ్లింది. దీంతో తన కుమార్తె అమెరికాలో ఉందని వారు పేర్కొంటూ.. ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐ టవర్ నిర్మాణ సంస్థకు, ఆర్పీ సింగ్‌కు మధ్య




విభేదాలు తలెత్తాయి. ఈ విషయాన్ని దాచి పెట్టి సదరు స్థలాన్ని డెవలప్‌మెంట్‌కు ఇచ్చారంటూ ఆర్పీ సింగ్‌పై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఐ టవర్ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. దీంతో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే లోన్ కోసం ఐ టవర్ నిర్మాణ సంస్థ బ్యాంకు వెళ్లడంతో ఈ విషయం బహిర్గమైంది.దాంతో గిఫ్ట్ డీడ్ వ్యవహారాన్ని ఆర్పీ సింగ్‌ని సంస్థ యాజమాన్యం నిలదీసి.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇక కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కావడంతో అందులోని ఫ్లాట్లను ఇప్పటికే పలువురు కష్టమర్లు కొనుగోలు చేశారు. బ్యాంక్ లోన్ రాకపోవడం, అలాగే కమర్షియల్ కాంప్లెక్స్ పూర్తి కాకపోవడంతో దాదాపు 700 మంది కొనుగోలు దారులు బాధితులుగా మారారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి : రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా



**మరికల్ :** తెలంగాణలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా డిమాండ్ చేశారు. మరికల్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన యూనియన్ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హార్టిజన్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగు లుగా అన్ని అర్హతలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి హార్టిజన్ ఉద్యోగులకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని,క్షేత్రస్థాయిలో కిందిస్థాయి ఉద్యోగుల నియామకాలను చేపట్టాలని, కారుణ్య నియామకాలను వెంటనే నియమించాలని పేర్కొన్నారు. అనారోగ్యం బారిన ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేసి పదవి విరమణ పొందే విధంగా అవకాశం కల్పించాలన్నారు. హార్టిజన్ ఉద్యోగులకు ఈపీఎస్ జీపీఎస్ వర్తింపచేయాలన్నారు. అంతకుముందు మరికల్ మండల కేంద్రంలో యూనియన్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవిందరాజు, డివిజన్ కార్యదర్శి మొగులప్ప, రఘు, రవీంద్ర చారి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, ఆనంద్ కుమార్, శ్రీధర్,పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి సాగునీళ్ళు ఇవ్వాలి

**గజ్వేల్, జూలై 16 :** రైతులకు వానాకాలం పంట కోసం మల్లన్న సాగర్ జలాలను కొడకండ్ల వద్ద కూడవెల్లి వాగులోకి వదిలి రైతుల పంట పొలాలకు నీళ్ళు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ మండలం కొడకండ్లలోని కొండపోచమ్మ కెనాల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలి పంట సమయానికి నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చేస్తే రేవంత్ ప్రభుత్వం రైతుల మీద కక్ష్య సాధింపు చర్యగా నీళ్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. మూడు రోజుల్లో నీళ్లను వదలకుంటే మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



హెచ్చరించారు. రైతులు వరి నాట్లు వేసుకునేందుకు నీళ్లు లేక వర్షాల కోసం మొగులుకు ముఖం పెట్టి చూస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల కనీసం కనికరం కూడా లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టుల్లోకి నీటిని ఎత్తిపోసి కాలువల ద్వారా సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. కూడవెల్లి హాల్దీ వాగులకు తక్షణమే సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు పందరి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకు బిగ్ షాక్




**కొవ్వూరు, జులై 16:** టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ధర్మాసనం ఊహించని షాక్ ఇచ్చింది. ఆయనపై లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి అని స్పష్టం చేసింది.ఏడు ఏళ్ల లోపు శిక్ష..!పిటిషనర్ పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్ని ఏడు ఏళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లు అని నల్లపురెడ్డి తరపు న్యాయవాది మనోహర్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సెక్షన్లు కూడా ఆయనకు వర్తించవు అని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి తొలిరోజు ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి మళ్ళీ రెండవ రోజు కూడా పునరుద్ఘాటించారు అని ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం.. పోలీసులు పెట్టిన సెక్షన్లు అన్ని ఏడేళ్లు లోపు శిక్ష పడేవి కావడంతో ప్రసన్నకుమార్ రెడ్డి ను లోని 35(3) ప్రకారం పిలిచి విచారించాలని ఆదేశాలు ఇచ్చింది.

# రప్పా రప్పా అంటూ జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్



**ఆంధ్రప్రదేశ్, జులై 16:** ఈరోజు పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈరోజు హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పాయకరావుపేటలో చేనేత సహకార సంఘాన్ని పరిశీలించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. జమదాని చీర్లకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు . చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పాయకరావుపేట పట్టణంలో జమాదాని చీరలు నేయడం శుభపరిణామని.. చేనత కార్మికులకు చేయూతను ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను సంభందించిన మంత్రి దృష్టికి తీసుకొని వెళతామన్నారు.జగన్ రెడ్డిది నీచ చరిత్ర.వైసీపీ అధినేత, మాజీ జగన్‌పై అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు. 50 వేల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టా యని.. కానీ జగన్ కు ఆ వ్యాఖ్యలు తప్పుల్లా కనిపించడం లేదని ఫైరయ్యారు. ప్రసన్నకుమార్ రెడ్డి.. జగన్ దగ్గరే నేర్చుకున్నారని చురకలు అంటించారు.రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు. రౌడీషీటర్లను, బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శి స్తున్నారని సెటైర్లు వేశారు. జగన్ ఒకసారి తలకాయ, మరోసారి మామాడికాయ తొక్కించారని చురకలు అంటించారు. జగన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలని హితవు పలికారు. ఒక ప్రజాప్రతినిధిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం



**తిరుమల :** తిరుమలశ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం బంగారు వాకిలి ఎదుట ఉన్న ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన మలయప్ప స్వామి విగ్రహాలను గరుత్మంతునికి అభిముఖంగా తీసుకువచ్చి , మరో పీఠం పై స్వామివారి సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులను దక్షిణాభిముఖంగా కూర్చుండబెట్టారు అనంతరం ఆనంద నిలయంలోని మూల విరాట్టుకు, బంగారు వాకిలి వద్ద ఆస్థానంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో, ఇతర ఉన్నతాధికారులు నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామి వారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు.శ్రీవారి ఆలయ ప్రధాన అర్చ కులు తలకు శ్రీవారి పాద వస్త్రంతో ‘ పరివట్టం’ ధరించి స్వామి వారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి ‘ నిత్యైశ్వర్యోభవ’ అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్ద జీయర్, చిన్న జీయర్‌కు, టీటీడీ తరపున ఈవోకు ‘లచ్చన’ అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. ‘రూపాయి’ హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యా దలు అనంతరం తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆస్థానం ముగిసిందని అర్చకులు తెలిపారు.

# అవన్నీ జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య: ధూళిపాళ్ల నరేంద్ర



**గుంటూరు, జులై 16:** రాష్ట్రంలో ఐదేళ్ల అరాచకానికి జగన్ మోహన్ రెడ్డే సూత్రధారి అని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు .మీడియాతో మాట్లాడుతూ.. పొన్నూరు లాంటి ప్రశాంత పల్లెల్లో రక్తపు కత్తులు తిప్పింది వైసీపీ అంటూ మండిపడ్డారు. గుంటూరు దళిత విద్యార్థిని రమ్యను పట్టపగలు హత్య చేసినప్పుడు అంబటి బ్రదర్స్ నోళ్ళు తెరవలేదని గుర్తుచేశారు. తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో దళిత మహిళ మీద సామూహిక అత్యాచారం జరిగితే జగన్ చలించలేదని ఫైర్ అయ్యారు. టీడీపీ దళిత నేత బండ్లమూడి బాబురావు మీద అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడితే వైసీపీ దళిత సంఘాలు కినుకువహించాయన్నారు ధూళిపాళ్ల.మాపై బురదజల్లేందుకు యత్నం..రేషన్ మాఫియా పొన్నూరు దళితుడు బర్నాబాస్‌ను అత్యంత దారుణంగా హత్య చేస్తే బాధిత కుటుంబం తరపున తాము పోరాటం చేస్తే వైసీపీ ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత కక్షలు, వ్యక్తుల మధ్య ఘర్షణను దాడిగా చిత్రీకరించి తమ మీద బురదజల్లాలనే ప్రయత్నం రోజు వారీగా చేస్తున్నారన్నారు. హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ రాజకీయాలు జగన్ మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అంటూ దుయ్యబట్టారు. తన నైజాన్ని పార్టీ శ్రేణులందరికీ అలవాటు చేశాడు జగన్ అని మండిపడ్డారు. వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయ క్లర్క్ రాసిన ఉత్తరాలు చదవటం ఆ పార్టీ నాయకుల వంతని, గంట గంటకు బులిటెన్లు చేయటం వైసీపీ మీడియా తంతు అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆ బంధాన్ని చెరచలేవు..‘నా ప్రాంతానికి, నా ప్రజలకు నా జీవిత ప్రయాణం తెరిచిన పుస్తకం. వాస్తవాలు, కథనాలు, కథలు అన్నీ మా ప్రజలకు పూర్తి అవగాహన ఉంది. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు. నా కుటుంబ రాజకీయ ప్రస్థానానికి ఈ ప్రాంతానికి ఉన్న అనుబంధాన్ని చెరచలేవు. ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యంలో ఆరు సార్లు శాసన సభ్యునిగా గెలిపించారు ఇక్కడి ప్రజలు’ అని ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# రాజానాలను తలదన్నేలా జగన్ నటన నక్కా ఆనంద సెటైర్



**అమరావతి, జులై 16:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు. మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా.. కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామకృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. వైసీపీ డ్రామా కంపెనీ..అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ కామెంట్స్ చేశారు. 11 సీట్లు ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనో భావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు పెట్టిన పోలీస్ అధికా రుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీ సులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపు కున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనే యులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తుచేశారు.వారంతా సైకో బ్యాచే..లోకేష్ సభలను.. పాదయాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీడీపీ నేత. చంద్రబాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్టు జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరికైనా తెలుసా అని నిలదీవారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు.అదే జగన్ అజెండా..కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. ‘జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు’ అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళ్తున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.

# పోలీసులకు సవాల్ విసిరిన దొంగలు ఏకకాలంలోనే



**శ్రీ సత్య సాయి జిల్లా, జులై 16:** జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. భారీ ఎత్తున చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు దొంగలు. పుట్టపర్తి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్టాఫ్ క్వార్టర్స్‌లో భారీ చోరీ జరిగింది. గత రాత్రి ఏకకాలంలో ఆస్పత్రి స్టాఫ్ క్వార్టర్స్‌లో దాదాపు పది ఇళ్లలో దుంగులు చోరీకి తెగబడ్డారు. మూడు బ్లాకుల్లో 10 నివాసాల్లో చోరీ చేసిన దొంగలు భారీ ఎత్తున నగదు, బంగారు నగలను అపహరించారు. రాత్రి ఆస్పత్రి స్టాఫ్ విధుల్లో ఉన్నారు. ఉదయం వచ్చి చూడగా తమ ఇళ్లల్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరు కున్న పోలీసులు ప్రతీ ఇంట్లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.అయితే ఒకేసారి 10 ఇండ్లలో చోరీ జరగడంతో ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అవాక్కైన పరిస్థితి. మరోవైపు దుండగులు చోరీ చేసిన ప్రదేశంలో కలెక్టర్ బంగ్లా కూడా ఉండడం విశేషం. నిరంతరం సెక్యూరిటీ ఉన్న ప్రాంతంలో చోరీ జరగడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ చోరీ లపై పోలీసులు కేసు నమోదు చేసి అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అతి త్వరలోనే దుండగులను పట్టుకుని తీరుతామని పోలీసులు చెబుతున్నారు. ఇంత భారీగా దొంగతనం జరగడం పట్ల స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే దొంగలను పట్టుకోవాల్సిందిగా పోలీసులను కోరుతున్నారు.

# ఏపీలో దారుణం ‘జై జగన్’ అని అనలేదని బట్టలు విప్పి

**విజయవాడ, జులై 16:** ఏపీలో రాజకీయాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. తాజాగా విజయవాడ, పెనమలూరులో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అభిమానులు రెచ్చిపోయారు. ‘జై జగన్’ అనాలంటూ బీజేపీ కార్యకర్తకు వైసీపీ కార్యకర్తలు.. గంగాధర్, బొర్రా వెంకట్ బెదిరింపులకు పాల్పడ్డారు. జై జగన్ అనేందుకు బీజేపీ కార్యకర్త నిరాకరించడంతో.. అతని నుంచి ఫోన్, మూడు వేల రూపాయలు లాక్కొని.. ఒంటి మీద ఉన్న దుస్తులు ఊడదీసి, దాడి చేసి అవమానించినట్లు బాధితుడి తెలిపాడు.పరారీలో నిందితులు..గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితుడు మంగళవారం (జులై 15, 2025) న పెనమలూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు సమాచారం. పెనమలూరు పోలీసులు చెప్పిన సమాచారం మేరకు.. తాము ఈ కేసు విచారణ జరిపామని, బాదితుడి మీద నిజంగానే దాడి జరిగిందని అన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యం వెలుగు చూసింది. ఈ దాడిని వైసీపీ అధిష్టానం ఖండిస్తుందో లేదో సమర్థిస్తుందో .

# అసలు, సిసలు సైకో పార్టీ వైసీపీ కోటంరెడ్డి ఫైర్



**నెల్లూరు, జులై 16:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపె నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సమావేశంలో ప్రజల సమస్యలపై కాకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీడీపీ సైకోల పార్టీ కాదని.. వైసీపీ సైకో పార్టీ అని గుర్తించే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అంతే కాకుండా ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని జగన్ ప్రశంసించడం కూడా ఆశ్చర్యకరమే అంటూ ఎద్దేవా చేశారు. జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉన్నాయంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పోస్ట్ చేశారు.కోటంరెడ్డి ట్విట్టర్ పోస్ట్..‘వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి విలేకరుల సమావేశం అంటే ప్రజా సమస్యలు ప్రస్తావిస్తారని, రాష్ట్రానికి మేలు చేసేవి చేస్తారని భావించా. కానీ అబద్ధాలతో కూడిన మాటలు ఆశ్చర్యం వేసింది. ఆంధ్రప్రదేశ్ ఆటవిక రాజ్యంగా తయారైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌ను ఆటవిక రాజ్యం చేసింది జగన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథంలో నడిపిస్తుంది చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీని సైకోల పార్టీగా జగన్ రెడ్డి అన్నారు. కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అసలు, సిసలు సైకో పార్టీగా వైసీపీని గుర్తించి 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా బుద్ధి రాలేదు. అత్యంత ఆశ్చర్యకరం జగన్ రెడ్డి అబద్దాలకు సైకో చర్యలకు పరాకాష్ట ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డిని మచ్చలేని అధికారిగా జగన్ ప్రశంసించడం. ధనుంజయరెడ్డి లాంటి మంచి అధికారిని కూడా వేధిస్తున్నారన్న జగన్ మాటలు వినడానికే కంపరంగా ఉంది. అయ్యా జగన్ రెడ్డి నీకు ధనుంజయ్ రెడ్డి మీద అంత ప్రేమ ఉంటే, ధనుంజయ్ రెడ్డి ఏ తప్పు చేయలేదు, తప్పు చేస్తే కేసు నమోదు చేయమని సీబీఐకి లేఖ రాయగలవా..? సూటిగా, స్పష్టంగా నా ప్రశ్నకు జగన్ రెడ్డి సమాధానం చెప్పగలిగితే సంతోషం’ అంటూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ట్వీట్ చేశారు.

# వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు: మంత్రి ఆనం



**నెల్లూరు, జులై 16:** ఏపీలో సుపరిపాలన తొలి అడుగు పెద్ద ఎత్తున జరుగుతోందని.. సూపర్ సిక్స్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో రూ.4.62 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయన్నారు. ఆత్మకూరులో 42 వేల కుటుంబాలను కలిశామని.. మిగిలిన కుటుంబాలను కూడా కలుస్తామని తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరుకు తాగు, సాగునీరు అందించేందుకు రూ.1800 కోట్లతో హైలెవల్ కెనాల్ తెచ్చామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పనులు నిలిపేయగా, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభించామన్నారు. హై లెవల్ కెనాల్‌తో లక్ష కుటుంబాలకు సాగునీరు, తాగునీరు అందించవచ్చని మంత్రి వెల్లడించారు.రూ.549 కోట్లతో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయన్నారు. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పలు మెట్ట ప్రాంతాలకు వెలుగొండతో మేలు జరుగుతుందన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్‌కు గతంలో రూ.28 వేల కోట్ల నిధులు ఇచ్చిందని.. కానీ గత ప్రభుత్వం దున్నపోతు మీద వానపడ్డట్టు వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో చర్చించి, మరో రెండేళ్ల కాలం పొడిగించేలా చేశారని తెలిపారు. సోమశిల నీటిని మర్రిపాడు ప్రజలకు అందించి, వారి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యమని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రూ.10.5 లక్షల కోట్ల భారం ఇచ్చి వెళ్లిందని... ఓ వైపు ఆ అప్పులు తీరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. హింద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ.3900 కోట్లు కేటాయించారని.. హింద్రీనీవాను కుప్పం వద్ద కావేరీ నదిలో కలపబోతున్నామని చెప్పారు. వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు సాగుతున్నామన్నారు. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్‌లు, మాఫియాలు పెట్రేగిపోతున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కాలేజీలు, స్కూళ్ల వద్ద తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని... యువత ఉపాధికి గండికొట్టిందని మండిపడ్డారు. ఆత్మకూరులో ఆగస్టు 1న 50 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. 1200 నుంచి 1400 మందికి స్పాట్‌లో ఉద్యోగాలు ఇవ్వనున్నారని.యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# బాలాసోర్‌లో విద్యార్థిని ఆత్మహత్యపై నిరసనలు

## ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు

**ఒడిశా:** ఒడిశా లోని బాలాసోర్ లో బీఈడీ విద్యార్థిని ఆత్మహత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్ చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఒడిశా వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఈ ఘటనకు నిరసనగా బీజేడీ కార్యకర్తలు ఇవాళ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒడిశా అసెంబ్లీ ఎదుట ఆందోళనకు దిగారు. వందలాది మంది నిరసనకారులు విధాన్ సభ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు నీటి ఫిరంగులు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మరోవైపు విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా బిజు జనతాదళ్ బాలాసోర్ బంద్ పాటిస్తోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 20 ఏండ్ల బాధిత యువతి బాలాసో ర్‌లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బాధిత విద్యార్థిని సెకండియర్ ఇంటిగ్రేటెడ్ బీఈడీ చదువుతున్నది. అయితే, తన లైంగిక వాంఛలు తీర్చాలంటూ హెచ్‌వోడీ సమీర్ కుమార్ సాహూ కొన్ని రోజులుగా ఆమెను వేధిస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఈ నెల 1న అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు కూడా



చేసింది. దీనిపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటారని ఆమె ఆశించింది. అయితే కమిటీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు, మిగతా విద్యార్థులు శనివారం (ఈనెల 12న) కాలేజీ గేట్ ముందు ఆందోళన నిర్వహించారు. హఠాత్తుగా బాధిత మహిళ.. ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు పరుగున వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంది. ఆమెను రక్షించడానికి ప్రయత్నించిన ఒక వ్యక్తి గాయపడ్డాడు. తోటి విద్యార్థులు వారిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు.

అయితే బాధితురాలి శరీరం 95 శాతం గాయపడటంతో మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె సోమవారం రాత్రి 11.46 గంటలకు మరణించింది. ఈ ఘటనకు సంబంధించి హెచ్‌వోడీ, ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసి ఇద్దరినీ అరెస్ట్ చేశారు. తన కుమార్తె మరణానికి ఐసీసీ సభ్యులే కారణమని, వాళ్లు పక్షపాత ధోరణితో ప్రవర్తించారని బాధితురాలి తండ్రి ఆరోపించారు. మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. బాధితురాలి స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలకు వేలాదిమంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అది ముమ్మాటికీ బీజేపీ సిస్టమ్ చేసిన హత్య అని ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఒడిశా బీజేపీ ప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయిబీజేపీ హత్యేబాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందని కాంగ్రెస్ నేత రాహుల్ మండిపడ్డారు. కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసినప్పటికీ బాధితురాలికి న్యాయం జరుగలేదని, ఆమె మృతికి సిస్టమ్ ఫెయిల్యూరే కారణమని మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. బీజేపీ ఇచ్చిన 'బేటీ బచావో.. బేటీ పడావో' నినాదం క్రమంగా ఒడిశాలో 'బేటా పడావో.. బేటీ జలావో(కూతురిని తగుల బెట్టండి')గా మారిందని బీజేడీ మండిపడింది.

# ఢిల్లీ పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు

## మూడు రోజుల వ్యవధిలోనే 10వ ఘటన



**ఢిల్లీ:** ఢిల్లీలోని పలు విద్యాసంస్థలకు వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసగా మూడో రోజైన బుధవారం నగరంలోని ఐదు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఢిల్లీలోని ద్వారక, వసంత్ కుంజ్, హౌస్ ఖాస్, పశ్చిమ్ విహార్, లోది ఎస్టేట్‌లో ఉన్న ఐదు పాఠశాలలకు బుధవారం ఉదయం ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి. ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్, వసంత్ కుంజ్‌లోని వసంత్ వ్యాలీ స్కూల్, హౌజ్ ఖాస్‌లోని మదర్స్ ఇంటర్నేషనల్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, లోది ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. తరగతి గదుల చుట్టూ ఉంచిన బ్యాక్‌ప్యాక్‌లలో పేలుడు పరికరాలు ఉంచినట్లు బెదిరింపు సందేశంలో పేర్కొన్నారు. రోడ్‌కిల్, బెంజీ పేరుతో ఈమెయిల్స్ పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ బెదిరింపు మెయిల్స్‌తో అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఆయా పాఠశాలల వద్దకు చేరుకున్నారు. పాఠశాలలను ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. వీటితోపాటు ఇవాళ ఉదయం 7:15 గంటల సమయంలో సెయింట్ స్టీఫెన్స్ కళాశాలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చినట్లు గుర్తించారు. మంగళవారం కూడా ఈ కళాశాలను లక్ష్యంగా చేసుకొని ఆగంతకులు బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా, గత మూడు రోజుల వ్యవధిలోనే ఢిల్లీలోని దాదాపు 10 పాఠశాలలు, ఒక కళాశాలకు ఇటువంటి బాంబు బెదిరింపులు వచ్చాయి.

# పాకిస్థాన్‌లో ఆకస్మిక వరదలు.. 116 మంది మృతి

## వందలాది మందికి గాయాలు

**పాకిస్థాన్ :** పొరుగు దేశం పాకిస్థాన్ లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదలకు భారీగా ప్రాణ నష్టం సంభవించింది. జూన్ 26 నుంచి పాక్ అంతటా కురిసిన కుండపోత వర్షాల కారణంగా సంభవించిన వరదలకు 116 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపుగా 253 మంది వరకూ గాయపడినట్లు ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (వెల్లడించింది. వర్ష సంబంధిత ఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 41 మంది గాయపడినట్లు తెలిపింది. అత్యధికంగా తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 44 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో



37 మంది, సింధ్ ప్రావిన్స్‌లో 18 మంది, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో 16 మంది మృతిచెందారు. ఈ వర్షాల కారణంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు ఐదుగురు గాయపడినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది. మరోవైపు ఆయా ప్రావిన్స్‌లకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వెదర్ అలర్ట్ జారీ చేసింది. పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల్లో గురువారం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించొచ్చని హెచ్చరించింది.

# కోట్ల మంది చనిపోయినా ఇంకా యాక్టివ్‌లోనే

## ఆధార్ కార్డులు ఆర్టీఐ రిపోర్ట్‌లో వెల్లడి




**ఢిల్లీ:** దేశంలో గత 14 సంవత్సరాల్లో సుమారు 11.7 కోట్ల మంది మరణించినప్పటికీ ఆధార్ కార్డులను జారీ చేసే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) మాత్రం కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే డీయాక్టివేట్ చేసిందని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వెల్లడైంది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే చాలా తక్కువ. 2025 జూన్ నాటికి భారతదేశంలో 142.39 కోట్ల ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇక ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల ప్రకారం.. ఏప్రిల్ 2025 నాటికి దేశ మొత్తం జనాభా 146.39 కోట్లుగా ఉంది. అయితే, 2007-2019 మధ్య ఏడాదికి సగటున 83.5 లక్షల మరణాలు నమోదయ్యాయి. ఈ లెక్కన గత 14 సంవత్సరాల్లో 11.69 కోట్ల మంది మరణించి ఉండొచ్చు. అయినప్పటికీ ఉడాయ్ ఈ 14 ఏళ్లలో కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే మరణాల ఆధారంగా డీయాక్టివేట్ చేసింది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే 10 శాతం మాత్రంగానే ఉంది. అయితే, ఈ ప్రక్రియ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా జరుగుతుందని సమాచార హక్కు చట్టం ద్వారా ఉడాయ్ వెల్లడించింది. 2024 డిసెంబర్ 31 నాటికి మరణాల ఆధారంగా మొత్తం 1.15 కోట్ల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ చేసినట్లు ఉడాయ్ తెలిపింది.

# పోలీసులపైకి దూసుకెళ్లిన వాహనం కాంగ్రెస్

## ఎమ్మెల్యే కుమారుడిపై హత్యాయత్నం కేసు

**భోపాల్:** ఇద్దరు పోలీసులకుపైకి వాహనం దూకించేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడు ప్రయత్నించాడు. అయితే వారిద్దరూ తృటిలో తప్పించుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదైంది. మధ్యప్రదేశ్‌లోని అలీరాజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జోబాట్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే సేనా పటేల్ కుమారుడు పుష్పరాజ్ సింగ్ గత వారం రాత్రి వేళ నంబర్ ప్లేట్ లేని ఎస్‌యూవీని వేగంగా నడిపాడు. అలీరాజ్‌పూర్ బస్ స్టాండ్ సమీపంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్స్ మీదకు ఆ వాహనాన్ని దూకించాడు. అయితే వారిద్దరూ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో విద్యుత్ స్తంభాన్ని ఆ వాహనం ఢీకొట్టింది. కాగా, తీవ్రంగా గాయపడిన పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ గుజారియా జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో



వైరల్ అయ్యింది. దీంతో పోలీస్ కానిస్టేబుల్స్‌పైకి వాహనాన్ని దూకించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమారుడు పుష్పరాజ్ సింగ్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. పరారీలో ఉన్న అతడ్ని అరెస్ట్ చేసేందుకు డీఎస్పీ అధికారి నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు రాజకీయ ఒత్తిడితోనే తమ కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే సేనా పటేల్, ఆమె భర్త మహేష్ పటేల్ ఆరోపించారు. తమ కుమారుడు నడిపిన వాహనం ప్రమాదానికి గురైందని తెలిపారు. అయితే పోలీస్ సిబ్బందిపై హత్యాయత్నంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిపై తాము హైకోర్టును ఆశ్రయిస్తామని మీడియాతో అన్నారు.

# విప్లవాత్మక రీతిలో డ్రోన్లు వినియోగిస్తున్న

## ఆర్మీ : చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్




**న్యూఢిల్లీ:** చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. మే 10వ తేదీన.. ఆపరేషన్ సింధూర్ సమయంలో.. పాకిస్థాన్ డ్రోన్లను, డ్రోన్ ఆయుధాలను వాడిందని, కానీ ఏ ఒక్కటి కూడా భారతీయ సైనిక లేదా పౌర కేంద్రాలను దాడి చేయలేకపోయినట్లు చెప్పారు. కైనిటిక్, నాన్ కైనటిక్ పద్ధతుల్లో ఆ డ్రోన్లను కూల్చివేశామని ఆయన తెలిపారు. కొన్ని డ్రోన్లను రికవరీ చేసినట్లు ఆయన చెప్పారు. యూఏఎస్ డ్రోన్ వ్యవస్థలు చాలా కీలకమైందని, స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన ఆ వ్యస్థలన్నీ ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎంతో ఉపయోగపడినట్లు తెలిపారు. మనల్ని మనం రక్షించుకునేందుకు డ్రోన్లపై ఇన్వెస్ట్ చేయాలన్నారు. యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం పెరిగినట్లు అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. వీటి గురించి చర్చించినప్పుడు.. డ్రోన్ల వ్యవస్థలో వికాసం సాధించామా లేక విప్లవాత్మక వినియోగం జరుగుతుందా అని ఆలోచించాల్సి వస్తుందన్నారు. డ్రోన్ల వ్యవస్థలో జరుగుతున్న అభివృద్ధిని వికాసంగా పరిగణించాలని, ఇక యుద్ధాల్లో వాటిని వాడుతున్న తీరును విప్లవాత్మకమైందిగా భావించాలని అనిల్ చౌహాన్ తెలిపారు. యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం విస్తరించిందన్నారు. విప్లవాత్మకమైన రీతిలో ఆర్మీ డ్రోన్లను వాడుతున్నట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో జరుగుతున్న యుద్ధాల్లో డ్రోన్ల పనితీరును ప్రత్యక్షంగా చూస్తున్న తెలిసిందే.

# ఇండియన్ ఆర్మీకి మరింత బూస్ట్

## అమెరికా నుంచి ఆ హెలికాప్టర్‌ల డెలివరీ

**రాజస్థాన్ :** భారత ఆర్మీకి మరింత బూస్ట్ అందనుంది. అమెరికానుంచి వచ్చేవారం మూడు అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు రానున్నాయి. జూలై 21న ఆ హెలికాప్టర్‌లు మన దేశానికి చేరుకోనున్నాయి. ఆ హెలికాప్టర్‌ల కోసం భారత్ ఎంతో కాలంగా ఎదురుచూస్తోంది. అనివార్య కారణాలవల్ల వాటి డెలివరీ ఆలస్యమైంది. ఆ హెలికాప్టర్‌లను శత్రుసేనలపై దాడలకు, గూఢచర్యానికి రెండు విధాలుగా వినియో గిస్తారు. అమెరికా నుంచి కొత్తగా వస్తున్న ఆ మూడు అపాచీ హెలికాప్టర్‌లను పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించనున్నట్లు భారత రక్షణ శాఖకు చెందిన వర్గాలు తెలిపాయి. ఈ అటాక్ హెలికాప్టర్‌లు భారత వాయుసేనకు చెందిన హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ కానున్నాయి. ఇండియన్ ఆర్మీ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో తొలి అపాచీ స్క్వాడ్రన్‌ను నెలకొల్పిన 15 నెలల తర్వాత ఈ హెలికాప్టర్‌లు భారత్‌కు వస్తున్నాయి. సప్లయ్ చైన్‌లో అంతరాయాలు, అంతర్జాతీయంగా జియోపొలిటికల్



పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఈ అపాచీ హెలికాప్టర్‌లు భారత్‌కు చేరుకోవడంలో ఆలస్యం జరిగింది. ఇప్పటికే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రెండు స్క్వాడ్రన్‌లు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయి. ఒకటి పఠాన్‌కోట్‌లో, మరొకటి జోర్హాట్‌లో పొజిషన్‌లో ఉన్నాయి. కాగా, ఇప్పటికే 2015లో అమెరికా ప్రభు త్వంతో, బోయింగ్‌తో కుదిరిన ఒప్పందం మేరకు భారత వాసేన అమెరికా నుంచి 22 అపాచీ హెలికాప్టర్‌లను కొనుగోలు చేసింది. 2020 జూలైలో అమెరికా వాటిని భారత్‌కు డెలివరీ చేసింది. అదే ఏడాది చివరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ వచ్చినప్పుడు మరో 6 అపాచీ హెలికాప్టర్‌ల కొను గోలుకు సంబంధించి ఒప్పందం కుదిరింది ఆ 6 హెలి కాప్టర్‌లకుగాను ఒప్పందంలో భాగంగా తొలి విడత మూడు హెలికాప్టర్‌లు 2024 మే, జూన్ నెలల్లో భారత్‌కు రావాల్సి ఉంది. పైన పేర్కొన్న కారణాల రీత్యా వాటి రాక ఆలస్యమైంది.

# ఫొటో కోసం పోజులిచ్చిపోయిన

## ఆలయ కమిటీ చైర్మన్



**భోపాల్:** గుడి వద్ద జరుగుతున్న పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా బిల్డప్ ఇచ్చేందుకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రయత్నించారు. ఫొటో కోసం పోజులిచ్చే క్రమంలో జారి గోతిలో పడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిత్రగుప్త ఆలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్నా యి. ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రఫుల్ శ్రీవాస్తవ ఆ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా ఫొటోలకు పోజులిచ్చేందుకు ప్రయత్నించారు. తట్టలో ఉన్న కాంక్రీట్ మెటీరియల్‌ను కార్మికురాలి నుంచి తీసుకుని లోతైన గోతిలో పోశారు. ఫొటో కోసం పోజులియ్యపోయిన ఆలయ కమిటీ చైర్మన్భోపాల్: గుడి వద్ద జరుగుతున్న పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా బిల్డప్ ఇచ్చేందుకు ఆలయ కమిటీ చైర్మన్ ప్రయత్నించారు. ఫొటో కోసం పోజులిచ్చే క్రమంలో జారి గోతిలో పడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిత్రగుప్త ఆలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రఫుల్ శ్రీవాస్తవ ఆ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనుల్లో సహాయం చేస్తున్నట్లుగా ఫొటోలకు పోజులిచ్చేందుకు ప్రయత్నించారు. తట్టలో ఉన్న కాంక్రీట్ మెటీరియల్‌ను కార్మికురాలి నుంచి తీసుకుని లోతైన గోతిలో పోశారు.

# నిమిష ప్రియను క్షమించం బ్లడ్‌మనీ కాదు న్యాయమే కావాలి



**కేరళ :** యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. 'ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్ట లేరని.. మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నింది తులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటు ంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కోట్లు) ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల నెంబర్ వన్

## బ్యాట్స్‌మెన్‌గా జో రూట్. బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇంగ్లండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ జో రూట్ ఐసీసీ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక టాప్ టెన్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారు. లార్డ్స్ టెస్టులో వీరోచితంగా పోరాటం చేసిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 34వ స్థానానికి చేరుకున్నాడు. లార్డ్స్‌లో భారత్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లిష్ ప్లేయర్ జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో 104, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేయడంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 888 పాయింట్లు ఉన్నారు. ఇక మరో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ రెండుస్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ కేన్ విలియమన్స్ రెండోస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఆరు, శ్రీలంక ప్లేయర్ కమిందు మెండిస్ ఏడు, టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఎనిమిది, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నారు. పంత్ ఒక స్థానం, గిల్ మూడు స్థానాలు దిగజారాడు. ఇక పదో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ జేమీ స్మిత్ పదో స్థానంలో నిలిచాడు. అయితే, లార్డ్స్‌లో 72 పరుగులు, 61 నాటౌట్‌గా నిలిచిన జడేజా ఐదు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకున్నాడు. ఇదే





మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 100, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ కూడా ఐదు స్థానాలు ఎగబాకి 35వ స్థానంలో ఉన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులకు ఐదు వికెట్లు సాధించి, బ్యాట్స్‌మెన్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలువడంతో రెండుస్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ టీమిండియా మిస్టరీ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 901 పాయింట్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడా రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ గణనీయంగా ఎగబాకి ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా ఆరో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 62 వికెట్లు 16.53 సగటుతో వికెట్లు తీసిన బోలాండ్.. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమర్స్ జార్జ్ లోహ్మాన్, సిడ్నీ బార్న్స్ మాత్రమే మెరుగైన సగటుతో వికెట్లు పడగొట్టారు. ఇప్పటికే టాప్-10లో ఆస్ట్రేలియా ప్లేయర్లు పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మిచెల్ స్టార్క్‌లతో ఐసీసీ ర్యాంకింగ్స్ టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. 1958లో ఇంగ్లండ్ జట్టు టాప్ 12లో ఆరుగురు బౌలర్లు ఉండగా.. తాజాగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఇక టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ 58వ స్థానం నుంచి 46వ స్థానానికి చేరుకున్నాడు.

# ఇంగ్లండ్ జట్టుకు షాక్.. రెండు పాయింట్లు కోత..

## మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా

ఇంగ్లండ్ జట్టుకు షాక్ తగిలింది. భారత్‌తో లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన విషయం తెలిసిందే. దాంతో ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ఒక స్థానం దిగజారి మూడోస్థానానికి చేరుకుంది. లార్డ్స్ టెస్టు మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ రెండు పాయింట్లు కోత విధించింది. అలాగే, బెన్ స్టోక్స్ నేతృత్వంలోని జట్టుకు మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా విధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పాయింట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఇంగ్లండ్‌కు ఈ జరిమానా విధించారు. ఇంగ్లిష్ జట్టు నిర్ణీత సమయంలో రెండు ఓవర్లు తక్కువగా బౌలింగ్ చేసినందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం భారత జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్నది. ఐసీసీ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. కనీస ఓవర్ రేటుకు సంబంధించిన సెక్షన్ 2.22 ప్రకారం ఆటగాళ్లు నిర్ణీత సమయానికి కంటే తక్కువ బౌలింగ్ చేస్తే ప్రతి ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5శాతం జరిమానా విధించినట్లు ఐసీసీ పేర్కొంది.అంతే కాకుండా ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ తగ్గిస్తారు. ఇంగ్లండ్ రెండు ఓవర్లు ఆలస్యంగా బౌలింగ్ చేసినందున




ఇంగ్లండ్ జట్టుకు రెండు పాయింట్లు కోత విధించారు. దాంతో పాయింట్లు 24 నుంచి 22కు తగ్గాయి. పాయింట్స్ శాతం 66.67 శాతం నుంచి 61.11 శాతానికి తగ్గింది. ఈ పరిణామంతో శ్రీలంక జట్టుకు ఊరట దక్కింది. 66.67 పాయింట్ల శాతంతో ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి రెండోస్థానంలోకి చేరుకుంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో గెలిచిన తర్వాత ఆస్ట్రేలియా వందశాతం పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే, భారతదేశం 33.33 పాయింట్ల శాతంతో నాలుగో స్థానంలో ఉన్నది. ఇక ఇంగ్లిష్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ తన తప్పుతో పాటు జరిమానాను అంగీకరించాడని.. దీనిపై అధికారిక విచారణ అవసరం లేదని తెలిపింది. ఆన్-ఫీల్డ్ అంపైర్లు పాల్ రీఫెల్, షరఫుదుల్లా ఇబ్నే షాహిద్, థర్డ్ అంపైర్ అహ్సాన్ రజా, ఫోర్త్ అంపైర్ నాల్గవ అంపైర్ గ్రాహం లాయిడ్ ఈ అభియోగాలు మోపారు.

# మూడో టెస్ట్ ఓటమికి జడేజానే కారణం

## విమర్శకులకు పుజారా స్ట్రాంగ్ రిప్లై

ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. 22 పరుగుల స్వల్ప తేడాతో పరాజయం మూటగట్టుకుంది. ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అద్భుత పోరాట పటిమను ప్రదర్శించాడు. 181 బంతులు ఆడి 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. టీమిండియాను గెలిపించేందుకు చివరి వరకు ప్రయత్నించాడు. అయితే దురదృష్టం వెంటాడడంతో టీమిండియా ఓటమి పాలైంది టీమిండియా ఓటమి పాలవడానికి జడేజానే కారణమని కొందరు మాజీలు విమర్శిస్తున్నారు. జడేజా మొదటి నుంచే కాస్త వేగంగా ఆడి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కొందరు అభిప్రాయపడ్డారు. టీమిండియా ఓడిపోయిందని విమర్శిస్తున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్లు గంగూలీ, అనిల్ కుంబ్లే, సునీల్ గవాస్కర్, అశ్విన్ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీరిపై మరో మాజీ క్రికెటర్ ఛతేశ్వర్ పూజారా ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు.'చివరి రోజు లార్డ్స్ పిచ్ చాలా



మందకొడిగా ఉంది. బంతి కూడా సాఫ్ట్‌గా మారిపోయింది. అలాంటి పరిస్థితుల్లో వేగంగా ఆడడం కుదిరే పని కాదు. ఈ సిరీస్‌లో జడేజా బ్యాటింగ్ బాగుంది. నాలుగో ఇన్నింగ్స్‌లో అలా బ్యాటింగ్ చేయడం సులభం కాదు. టెయిలెండర్ల అండతో మ్యాచ్‌ను ముగించాలని జడేజా అనుకుని ఉండవచ్చు. అనవసరంగా వికెట్ పారేసుకోకూడదని జడేజా పట్టుదలగా ఆడాడు. అయితే అదృష్టం కలిసి రాలేదు' అని ఛతేశ్వర్ పూజారా అభిప్రాయపడ్డాడు.

# ఫౌజా సింగ్ ఇకలేరు.. రోడ్డు ప్రమాదంలో దిగ్గజ అథ్లెట్ మృతి



**జలంధర్ :** భారత దిగ్గజ అథ్లెట్ ఫౌజా సింగ్ కన్నుమూశారు. జలంధర్ సమీపంలోని బియాస్ పిండ్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 114 ఏండ్ల ఫౌజా సింగ్ తుదిశ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో ఫౌజాసింగ్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. దగ్గరలోని ప్రైవేట్ దవాఖానకు తరలించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ప్రపంచంలోనే కురువృద్ధ అథ్లెట్‌గా పేరుగాంచిన ఈ పంజాబ్ పుత్తర్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. వందేండ్ల వయసును ఏమాత్రం లెక్కచేయకుండా యువకులకు సవాలు విసురుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ మారథాన్‌లలో బరిలోకి దిగి సత్తాచాటారు. ఫౌజా సింగ్ మృతి పట్ల పలు ప్రపంచ దేశాలు తమ దిగ్భ్రాంతి ప్రకటించాయి. 1911 ఏప్రిల్ 1న జన్మించిన ఫౌజాసింగ్ 89 ఏండ్ల వయసులో అథ్లెటిక్స్ కెరీర్ మొదలుపెట్టారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

## 34% పెరగనున్న జీతాలు

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో వేతన సంఘం అమలు కోసం చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ 8వ వేతన సంఘం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లను గణనీయంగా పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు తెలిసింది.ఏకంగా 30 నుంచి 34 శాతం వరకూ పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇది జనవరి 2026 లేదా 2027లో అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. 8వ వేతన సంఘం సిఫార్సుల వల్ల దాదాపు 44 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ.1.8 లక్షల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది.ప్రతి పదేళ్లకు ఒక వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తూంటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వేతన నిర్మాణాలను ఈ



కమిషన్ సమీక్షించి సవరిస్తుంటుంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. జనవరి 2016 %-% డిసెంబర్ 2025 మధ్య ఏడో వేతన సంఘం 14 శాతం జీతాల పెంపును అమలు చేసిన విషయం తెలిసిందే.

# రష్యాతో వ్యాపారం చేస్తే 100 శాతం సుంకం

## భారత్‌కు నాటో హెచ్చరికలు

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో రష్యా ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వకుండా రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న దేశాలపై భారీ స్థాయిలో సుంకాలు విధించాలని యోచిస్తోంది. మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న భారత్, చైనాపై 500 శాతం సుంకాలు (500విధిస్తామని రిపబ్లికన్ సెనేటర్ ఇటీవలే హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా నాటో (కూడా ఇలాంటి హెచ్చరికలే చేసింది.మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తే భారత్ సహా చైనా, బ్రెజిల్‌పై 100 శాతం సుంకం విధిస్తామని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టె హెచ్చరించారు. చైనా అధ్యక్షుడు, భారత ప్రధాని, బ్రెజిల్ అధ్యక్షుడు.. ఎవరైనా సరే రష్యాతో వ్యాపారం చేస్తూ వారి నుంచి చమురు గ్యాస్ వంటివి కొనుగోలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆయా దేశాలపై 100 శాతం సుంకం విధిసామని హెచ్చరించారు. ఇదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చలకు రాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారుభారత్‌పై అమెరికా 500 శాతం సుంకాలు..!మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న ) భారత్, చైనాపై 500 శాతం




సుంకాలు విధిస్తామంటూ రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహంఇటీవలే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ఓ బిల్లును కూడా తీసుకురానున్న తెలిపారు. 'రష్యా ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌కు సాయం చేయని దేశాల ఉత్పత్తులపై 500 శాతం సుంకం ఉంటుంది. భారత్ , చైనా దేశాలు మాస్కో నుంచి 70 శాతం చమురు కొనుగోలు చేస్తున్నాయి' అని అన్నారు.రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించే దేశాలపై అధిక సుంకాలు విధించేలా ట్రంప్ మద్దతుతో యూఎస్ సెనేట్‌లో బిల్లును తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ బిల్లు వచ్చే నెలలోనే ప్రవేశ పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. చైనా సైతం మాస్కో నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. దీంతో యూఎస్ తెచ్చే ఈ బిల్లు భారత్, చైనా దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

# క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు.

## తక్కువ వేతనాలు కారణమట

దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి.తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం




ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది పయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది.ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతంఉన్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

# చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్‌చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది.

# రాజ్యసభ ఎంపీగా కమల్: రజనీకాంత్‌కు శుభవార్త చెప్పిన లోకనాయకుడు



తమిళ సినీ దిగ్గజాలు కమల్ హాసన్, రజనీ కాంత్ ఒకేచోట కలుసుకున్నారు. దిగ్గజనటుడు కమల్ హాసన్ రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన సందర్భంగా ఈ శుభవార్తను తన స్నేహితుడితో పంచుకోవడానికి రజనీకాంత్ నివాసానికి వెళ్లారు. ఈ విషయాన్ని కమలే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు."నా స్నేహితుడు రజనీ కాంత్‌కు రాజ్యసభ ఎంపీగా నా కొత్త ప్రయాణం గురించి తెలియజేశాను. ఎంతో సంతోషంగా ఉంది" అని కమల్ హాసన్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. దీనితో పాటు ఫోటోలను పంచుకున్నాడు. ఈ ఫోటోలలో కమల్ హాసన్ తన రాజ్యసభ ఎంపీ ఆర్డర్‌ను రజనీకాంత్‌కు చూపిస్తూ ఉండగా, మరొక ఫోటోలో వారిద్దరూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. మక్కల్ నీది మైయం పార్టీ అధినేత కమల్ హాసన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఒప్పందం ప్రకారం కమల్‌హాసన్‌ని రాజ్యసభకు నామినేట్ చేయడంతో పాటు ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది డీఎంకే.సినిమాల విషయానికొస్తే, కమల్ హాసన్ఇటీవలే మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. రజనీకాంత్ విషయానికొస్తే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తుండగా ఈ చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది. అలాగే దర్శకత్వంలో జైలర్ 2 సినిమా చేస్తున్నాడు.

# నటుడు రవితేజ తండ్రి రాజగోపాల్ కన్నుమూత మెగాస్టార్ సంతాపం






టాలీవుడ్ ప్రముఖ నటుడు, మాస్ మహారాజా రవితేజ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి భూపతిరాజు రాజగోపాల్ రాజు (90) కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మంగళవారం (జూలై 15) రాత్రి హైదరాబాద్‌లోని రవితేజ నివాసంలో తుదిశ్వాస విడిచారు. రాజగోపాల్ రాజు మృతితో రవితేజ కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన అంత్యక్రియలు బుధవారం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజగోపాల్ రాజు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు, రవితేజ అభిమానులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా ఎక్స్ వేదికగా తన సంతాపం ప్రకటించారు.సోదరుడు రవి తేజ నాన్నగారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. అయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లోకలిశాను. చాలా సరదాగా హుషారుగా మాట్లాడేవారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అంటూ చిరు రాసుకోచ్చాడు.రాజగోపాల్ రాజుకు రవితేజతో పాటు రఘు, భరత్ రాజు అనే మరో ఇద్దరు కుమారులు ఉన్నారు. 2017లో జరిగిన కారు ప్రమాదంలో భరత్ రాజు మరణించిన సంగతి తెలిసిందే. రాజగోపాల్ రాజు స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గంపేట. ఉద్యోగరీత్యా పలు ప్రాంతాల్లో పనిచేయడం వల్ల రవితేజకు వివిధ యాసలు అలవడ్డాయని చెబుతుంటారు. ఈ మధ్యకాలంలో సినీ పరిశ్రమలో వరుస విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల కోట శ్రీనివాసరావు, బి. సరోజా దేవి వంటి ప్రముఖులు కన్నుమూయగా, ఇప్పుడు రవితేజ తండ్రి మరణ వార్త సినీ లోకాన్ని మరింత విషాదంలోకి నెట్టింది.

# కాస్త గ్యాప్ తీసుకోబోతున్న ప్రభాస్ ఇప్పట్లో సలార్2 రావడం కష్టమేనా



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ క్షణం తీరిక లేకుండా వరుస సినిమాల షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. చివరిగా 'కల్కి 2898 ' సినిమాతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న డార్లింగ్, ప్రస్తుతం 'ది రాజా సాబ్' షూటింగ్‌లో పాల్గొంటున్నాడు. అంతేకాకుండా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' చిత్రాన్ని కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ రెండు సినిమాల తర్వాత ప్రభాస్ అభిమానులు ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ 'సలార్ 2: శౌర్యాంగ పర్వ' . మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో, సీక్వెల్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభంపై ఇంకా ఎలాంటి అధికారిక అప్‌డేట్ రాకపోవడం ఫ్యాన్స్‌ను నిరాశపరుస్తోంది. టాలీవుడ్ వర్గాల సమాచారం మేరకు, ప్రభాస్ ఈ సీక్వెల్‌కి కొంత గ్యాప్ తీసుకోవాలనుకుంటున్నాడట. మరోవైపు 'సలార్' దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో చేస్తున్న 'డ్రాగన్' చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఆ తర్వాత అల్లు అర్జున్‌తో మరో భారీ ప్రాజెక్ట్ కూడా చేయనున్నట్టు సమాచారం. హొంబలే ఫిలిమ్స్ మాత్రం 'సలార్ 2'ను త్వరగా సెట్స్ పైకి తీసుకెళ్లాలని భావిస్తోంది. కానీ దర్శకుడు ప్రశాంత్ నీల్ షెడ్యూల్, మరియు ప్రభాస్ ఇతర ప్రాజెక్టుల తాలూకు కమిట్మెంట్స్ దృష్ట్యా ఈ చిత్రం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి .ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా డిసెంబర్ 5, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఆ తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ', అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఓ సినిమా కూడా లైన్‌లో ఉంది. మరోవైపు నిర్మాత దిల్ రాజు, అల్లు అర్జున్‌తో కలిసి 'రావణం' అనే పాన్-ఇండియా మల్టీస్టారర్ ప్రాజెక్ట్ చేయనున్నట్టు ఇండస్ట్రీలో టాక్.ఈ బిజీ షెడ్యూల్ మధ్య సలార్ 2 ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని ప్రతి ఒక్కరు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయితే షూటింగ్‌కి ఇతర ప్రాజెక్టుల తాలూకు కమిట్మెంట్స్ దృష్ట్యా ఈ చిత్రం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి .ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమా డిసెంబర్ 5, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఆ తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ', అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఓ సినిమా కూడా లైన్‌లో ఉంది. సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడం వల్ల అందరిలో అసహనం కలుగుతుంది.మరి మేకర్స్ ఎప్పుడు కనికరిస్తారో చూడాల్సి ఉంది.

# సమంత ఊ అంటావా పాటని విదేశీయులు మక్కీకి మక్కీ దింపేశారుగా



ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచంలోని అన్ని సినిమాలు, మ్యూజిక్, ఆర్ట్ అంతా కూడా అందరికి అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలో సినిమాల కథలు, సాంగ్స్, మ్యూజిక్ ఈజీగా కాపీ జరుగుతు న్నాయి. హాలీవుడ్ సినిమాలకి సంబంధించిన కథ, మ్యూజిక్ కాపీ చేస్తున్నారంటూ దక్షిణాది, ఉత్తరాది టెక్నీషియన్స్‌పై అప్పట్లో విమర్శలు వచ్చేవి. అయితే ఇప్పుడు దేవి శ్రీ సంగీత సారథ్యంలో రూపొందిన ఊ అంటావా సాంగ్‌ని విదేశీయులు కాపీ కొట్టారంటూ దేవి శ్రీనే స్వయంగా పేర్కొనడంతో ఈ విషయం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. దిల్ రాజు డ్రీమ్స్ లాంచింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్లో దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ.. నేను 5 నిమిషాల్లో చెన్నైలో క్రియేట్ చేసిన 'ఊ అంటావా.. ఊహు అంటావా' సాంగ్ ని ఎవరో కాపీ కొట్టారు. వాళ్ల మీద కేస్ వేయాలా, ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాను అని అన్నారు.అయితే మన తెలుగు సాంగ్ ని కాపీ కొట్టినందుకు గర్వంగా కూడా ఉంది అని అన్నారు. అయితే ఈ సాంగ్ ఎవరు కాపీ కొట్టారా అని అప్పటి నుండి నెటిజన్స్ తెగ వెతకడం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఏడు నెలల క్రితం టర్కిష్ సింగర్ మన పాటని కాపీ కొట్టినట్టు తేలింది. టర్కిష్ సింగర్ అతియే ఊ అంటావా సాంగ్ మ్యూజిక్ ని కాపీ కొడుతూ 'అన్లయినా..' అంటూ టర్కిష్ భాషలో ఓ ప్రైవేట్ సాంగ్ ని చేయగా, ఈ సాంగ్ అచ్చం మన సాంగ్ మాదిరిగానే ఉంది. దీంతో ఈ వీడియోపై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాపీ కొడితే కొట్టావు కనీసం క్రెడిట్స్ అయిన ఇవ్వాలి కదా అని అంటున్నారు. ప్రస్తుతం రెండు పాటలు నెట్టింట వైరల్‌గా మారాయి.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప: ద రైజ్'కు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా ఇందులో ఊ అంటావా అనే స్పెషల్ సాంగ్‌కి సమంతతో స్టెప్పులు వేయించారు. ఈ పాట ఫుల్ ఫేమస్ అయింది. క్రికెటర్స్ కూడా ఈ పాటలకి స్టెప్పులు వేసి అలరించారు. అయితే ఈ పాటని తమిళ హీరో సూర్య నటించిన 'వీడొక్కడే' సినిమాలో 'హానీ' అని ఓ స్పెషల్ సాంగ్ నుండి దేవి శ్రీ ప్రసాద్ కాపీ చేశాడని అప్పట్లో నెటిజన్స్ కామెంట్ల వర్షం కురిపించారు. ఆ పాట, ఈ పాట సేమ్ ఉన్నాయని అన్నారు. కాని పుష్ప చిత్ర బృందం కాని, దేవి కాని స్పందించలేదు.

# సరికొత్త రూల్స్‌తో బిగ్ బాస్ సీజన్ 9. పోటీ మాములుగా ఉండదు మరి



బుల్లితెర ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న బిగ్ బాస్ రియాలిటీ షో సక్సెస్ ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. మరి కొద్ది రోజులలో సీజన్ 9 మొదలు కానుండగా, ఇప్పటికే ప్రమోషన్స్ మొదలు పెట్టారు. ఇటీవల పలు వీడియోలు విడుదల చేసి షోపై ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు. సెప్టెంబర్ 2025లో ఈ సీజన్ ప్రారంభం కానుండగా, ప్రస్తుతం షోకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారు. షోకి హెూస్ట్‌గా కింగ్ నాగార్జుననే కొనసాగనున్నారని అధికారికంగా వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ సీజన్‌లో కొన్ని కీలక మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సీక్రెట్ రూమ్, రీ-ఎంట్రీ వంటి పాత కాన్సెప్ట్‌లను తప్పించాలన్న ఆలోచనలో ఉన్నారు. వీటి బదులుగా కొత్త మైండ్ గేమ్స్, ఇంటెన్స్ డ్రామా అంశాలపై ఎక్కువగా ఫోకస్ చేయనున్నారు. ఎలిమినేషన్ ప్రాసెస్‌కి సంబంధించి కూడా కొన్ని నూతన నియమాలు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. గత సీజన్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం వలన , కొందరు కంటెస్టెంట్లకు ఒత్తిడికి గురైనట్టు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో మానసిక స్థైర్యం, వ్యక్తిత్వ ప్రదర్శన, సామాజిక పరిపక్వత వంటి అంశాలపై ఎక్కువగా ఆధారపడే టాస్కులు ప్లాన్ చేస్తున్నారు.ఈ సారి షోలో పాల్గొనే కంటెస్టెంట్స్ లిస్ట్ కూడా విడుదలైంది. సెలబ్రిటీలతో పాటు సామాన్యులని సైతం ఈ సారి బిగ్ బాస్ షోలోకి తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది.బిగ్ బాస్ తెలుగు 9 మునుపటి సీజన్లను మించేలా మేకర్స్ ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. బిగ్ బాస్ షోలో పాల్గొనే కంటెస్టెంట్ల జాబితాలో రీతూ చౌదరి పేరు హైలెట్ అవుతోంది. ఆమెకు ఒకింత భారీ స్థాయిలోనే రెమ్యునరేషన్ ఆఫర్ చేశారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్.నవ్య స్వామి, సుమంత్ అశ్విన్, జ్యోతి రాయ్ లతో పాటు కల్పికా గణేష్, తేజస్విని గౌడ, అలేఖ్య సిస్టర్స్ లో ఒకరు, ఆర్జే రాజ్, శ్రావణి వర్మ, సాయికిరణ్, దీపికా, ఈకనాథ్, దెబ్జానీ, మరి కొందరు ప్రముఖ సెలబ్రిటీలు ఈ షోలో పాల్గొనే ఛాన్స్ అయితే ఉంది.

# రామ్ చరణ్- ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌పై జోరుగా ప్రచారాలు



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టర్ తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. పెద్ది అనే టైటిల్‌తో పాన్ ఇండియా చిత్రంగా ఈ మూవీ రూపొందుతుంది. ఈ ఏడాది చివరికి పూర్తయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం పూర్తయ్యాక చరణ్ వెంటనే తన తదుపరి ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాలన్న ఆలోచనలో ఉన్నాడు. బుచ్చిబాబు సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో భారీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందన్న వార్తలు గత కొన్ని రోజులుగా వినిపిస్తున్నాయి. అయితే ఆ సినిమా కంటే ముందు మరో ప్రాజెక్ట్ పూర్తి చేయాలని చరణ్ అనుకుం టున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే వివిధ దర్శకులతో చర్చలు జరుపుతున్నాడు.తాజాగా ప్రశాంత్ నీల్ %రామ్ చరణ్ కాంబినేషన్ పై మీడియాలో జోరుగా వార్తలు వస్తున్నాయి. 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో రామ్ చరణ్ సినిమా ఖరారైందని, త్వరలోనే సెట్స్ పైకి వెళ్ళబోతుందంటూ ప్రచారం జరిగింది. కానీ వాస్తవానికి ఈ వార్తల్లో ఎటువంటి నిజం లేదని తెలిసింది.ప్రస్తుతం ప్రశాంత్ నీల్ పూర్తిగా ఎన్టీఆర్‌తో చేస్తున్న "డ్రాగన్" సినిమాపైనే ఫోకస్ పెట్టాడు. ఆ సినిమా 2026 జూన్‌లో విడుదల కానుంది. అనంతరం ఆయన ప్రభాస్‌తో సలార్ 2, యశ్‌తో కేజీఎఫ్ 3 ప్రాజెక్ట్స్ తెరకెక్కించనున్నాడు. ఇవన్నీ ముందుగానే ప్రకటించిన ప్రాజెక్టులే కావడంతో, ఇప్పుడు కొత్త సినిమాలపై ఆయన ఎలాంటి ఫోకస్ పెట్టడం లేదు.అంతేకాదు, రామ్ చరణ్ పశాంత్ నీల్ కలయికపై ఇప్పటి వరకు ఎలాంటి కథా చర్చలు జరగలేదని, కథ చెప్పినట్టూ, చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వస్తున్న వార్తలన్నీ పూర్తిగా రూమర్స్ మాత్రమేనని తెలుస్తోంది. ప్రస్తుతం చరణ్, తన తదుపరి సినిమా కోసం పలు కథలు వింటున్నాడు. మొత్తానికి, రామ్ చరణ్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌పై వస్తున్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగించినా, ప్రస్తుతానికి అటువంటి ప్రాజెక్ట్ ఫిక్స్ కాలేదు. అయితే చరణ్ .. సుకుమార్ సినిమా ముందు ఏ దర్శకుడిని ఫైనల్ చేస్తాడో చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794